





నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

గురువారం 8, జనవరి, 2026





- ఖమ్మం గడ్డపై కేటీఆర్ సమరశంఖం
- "రాష్ట్రానికి కేసీఆరే శ్రీరామ రక్ష..
- వచ్చేది గులాబీ రాజ్యమే!"
- బిఆర్ ఎస్ ప్రభుత్వ మే!!
- సర్పంచ్ లు ఉప సర్పంచుల సన్మాన సభలో కాంగ్రెస్ పై మండిపడ్డ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్

# రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో దగా పడ్డ ప్రజలు

**ఖమ్మం, సూర్య బ్యూరో జనవరి 7 :** తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు కోసం, బిడ్డల ఉజ్వల ప్రావిడెన్స్ కోసం రానున్న శాసన సభా ఎన్నికల్లో కేసీఆర్ నాయకత్వం లోని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మళ్ళీ ప్రతిష్టించు కోబోతున్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. బుధవారం ఖమ్మం నగరంలో కొత్తగా ఎన్నికైన పార్టీ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌ల సన్మాన సభలో పాల్గొన్న ఆయన, కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే ప్రజలు అన్ని విధాలా నష్టపోయారని కేటీఆర్ మండిపడ్డారు.

2లో







# క్రీడాకారులకు క్రీడా స్ఫూర్తే ముఖ్యం

- గెలుపు ఓటములు సహజం
- జాతీయ కబడ్డీ పోటీల ప్రారంభ సభలో మంత్రులు శ్రీహరి, సీతక్క

**మణుగూరుఆర్‌సి/ పినపాక,సూర్య(మేజర్ న్యూస్) -** క్రీడాకారులకు క్రీడా స్ఫూర్తి చాలా ముఖ్యమని.. గెలుపు ఓటములు సహజమని మంత్రులు వాకాటి శ్రీహరి,ధనసరి అనసూయ (సీతక్క) స్పష్టం చేశారు. ఏడూళ్ళ బయ్యారం గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కంది చారిటబుల్ ట్రస్ట్, మౌర్య టెక్ సౌజన్యంతో నిర్వహిస్తున్న 69వ జాతీయస్థాయి అండర్-17 బాలుర కబడ్డీ పోటీలను మంత్రులు,స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా జాతీయస్థాయి కబడ్డీ పోటీల ప్రారంభోత్సవానికి జిల్లాకు విచ్చేసిన మంత్రులు వాకాటి శ్రీహరి, ధనసరి అనసూయలకు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఘన స్వాగతం పలికారు.

2లో

## జిల్లా జడ్జిని మర్యాదపూర్వకంగా కలిసిన

# జిల్లా అటవీ శాఖ అధికారి



ఖమ్మం ,సూర్య బ్యూరో : ఖమ్మం జిల్లా అటవీ శాఖాధికారి (డి యఫ్ ఓ) సిద్ధార్థ విక్రమ్ సింగ్, ఐయఫ్ యస్. అటవీ శాఖ సిబ్బందితో కలిసి ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి, ఖమ్మం జిల్లా కోర్టు రాజా గోపాల్ (డి.జే) ను మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని జడ్జి కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా, సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకుని పర్యావరణానికి, పక్షులకు మరియు ప్రజల భద్రతకు తీవ్ర ముప్పు కలిగించే నిషేధిత నైలాన్ / సింథటిక్ మంజా వినియోగాన్ని నివారించేందుకు ప్రజల్లో అవగాహన కల్పించాలనే లక్ష్యంతో రూపొందించిన అవగాహన పోస్టర్లను సంయుక్తంగా ఆవిష్కరించారు.

2లో



# వందేళ్లైనా ప్రజాదరణ తగ్గని ఏకైక పార్టీ సిపిఐ

- ప్రజాఉద్యమాల్లో భారతగడ్డపై మరో వందేళ్లైనా అగ్రభాగానే ఉంటాం
- జనబలంతో కొత్తగూడెం కార్పొరేషన్ణ కైవసం చేసుకుంటాం
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఏ సాబీర్ పాషా
- ఐదో రోజు చుంచుపల్లి, కొత్తగూడెంలో జరిగిన సిపిఐ వందేళ్ల ప్రచార జాతా
- సిపిఐ ప్రచారజాతాకు ఘన స్వాగతం
- గౌతంపూర్ నుంచి బైపాస్ రోడ్డు వరకు భారీ ర్యాలీ

3లో

# రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో దగా పడ్డ ప్రజలు



మొదటి పేజీ తరువాయి

"నేడు రాష్ట్రంలో రైతు బంధు లేదు, సంక్షమ పథకాలు నిలిచిపోయాయి, రుణమాఫీ ఊసే లేదు. ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేదు" అని ఆయన విమర్శించారు. కేసీఆర్ హయాంలో ఎరువుల కోసం రైతులు ఎన్నడూ ఇబ్బంది పడలేదని, ఆనాడు పొలం వద్దకే ఆటోల్లో ఎరువులు వచ్చేవని గుర్తు చేశారు. "నేడు క్యూ లైన్లలో రోజుల తరబడి వేచి ఉన్నా బస్తా ఎరువు అందడం లేదున్నారు. ప్రభుత్వం తెచ్చిన యాప్‌లు, కార్డులు రైతులకు శాపంగా మారాయని, ఎరువులే లేనప్పుడు యాప్ ఎందుకు?" అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృష్ణా, గోదావరి నదులపై కనీస అవగాహన లేదని కేటీఆర్ ధ్వజమెత్తారు. నీటి వాటాల గురించి అడిగితే పొంతన లేని సమాధానాలు చెబుతున్నారని, ఏ ప్రాజెక్టు ఎక్కడ ఉందో కూడా తెలియని 'అజ్ఞాన ముఖ్యమంత్రి' పాలనలో మనం ఉన్నామని విమర్శించారు. ఖమ్మం జిల్లా మంత్రులు కేవలం పర్సంటేజీల కోసమే పనిచేస్తున్నారని, ప్రజలను గాలికి వదిలేశారని ఆరోపించారు. సీతమ్మ సాగర్, భక్త రామదాస్ ప్రాజెక్టులను బీఆర్ఎస్ 90 శాతం పూర్తి చేస్తే, కాంగ్రెస్ వాటిని అటకెక్కించిందని మండిపడ్డారు. దీపావళికి బాంబులు పేలుస్తామన్న మంత్రులు, ఇప్పుడు సొంత కేసులు మాఫీ చేసుకోవడానికి ఢిల్లీ పెద్దల కాళ్లు పట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్ర అప్పులపై కాంగ్రెస్ చేస్తున్న విమర్శలను కేటీఆర్ తిప్పికొట్టారు. రాష్ట్రం ఏర్పడినప్పుడు ఉన్న రూ. 75 వేల కోట్ల అప్పు కేసీఆర్ హయాంలో రూ. 2.80 లక్షల కోట్లకు పెరిగిందని, సంక్షమ పథకాలు,అభివృద్ధి కోసమే కేసీఆర్ అప్పు చేశారని స్పష్టం చేశారు. "కేసీఆర్ అభివృద్ధి కోసం అప్పు చేస్తే, నేటి సీఎం ఢిల్లీకి కప్పం కట్టడానికి ప్రజల సొమ్మును వాడుతూ 'పేమెంట్ సీఎం'గా మారారు" అని తీవ్రంగా విమర్శించారు.



రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఖమ్మం జిల్లాలో 7 నుండి 8 సీట్లు బీఆర్ఎస్ గెలుచుకోవడం ఖాయమని కేటీఆర్ జోస్యం చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇప్పటికే 40 శాతం సర్పంచ్ స్థానాలను గెలుచుకోవడం ద్వారా ప్రజలు మార్పును కోరుకుంటున్నారని స్పష్టమైందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కూడా ఇదే జోరు కొనసాగించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.మార్పు అని కాంగ్రెస్ పార్టీని గెలిపించారు కదా అని రైతుల్ని అడిగితే.అబశ్రీశ్రీ పాలిచ్చే బర్రెను వదిలిపెట్టి కాళ్లతో తన్నే దున్నపోతుని తీసుకొచ్చామని రైతులు చెప్పారని కేటీఆర్ అన్నారు. జిల్లాలో 90 శాతం పూర్తి చేసిన పనులను వారు ప్రారంభోత్సవ కార్యక్రమాలు చేసుకొని గొప్పగా చెప్పుకుంటున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ హయాంలో సర్పంచ్ ఎన్నికల్లో నిలబడినందుకు కాంగ్రెస్ అభ్యర్థులు దొరకలేదని, ఇదే కాంగ్రెస్ ప్రభుత్వంలో బీఆర్ఎస్ సర్పంచులు గెలిచారంటే కాంగ్రెస్ ప్రభుత్వం పై ఎంత వ్యతిరేకత ఉన్నదో ఆలోచన చేయాలన్నారు.

**సరిహద్దుల్లో ఘన స్వాగతం - సందడిగా మారిన ఖమ్మం**

హైదరాబాద్ నుండి రోడ్డు మార్గాన ఖమ్మం చేరుకున్న కేటీఆర్‌కు కార్యకర్తలు బ్రహ్మరథం పట్టారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎంపీ నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర తదితరులు ఆంజనేయస్వామి ఆలయం వద్ద స్వాగతం పలికారు. భారీ కాన్వాయ్‌తో, టపాసుల హోరు, బీఆర్ఎస్ పాటల మధ్య ర్యాలీ సాగింది. బైపాస్ రోడ్డులో ట్రాఫిక్ స్తంభించినా, అభిమానుల కోలాహలం మిన్నంటింది. మార్గమధ్యలో సూర్యాపేట జిల్లా మోతె మండలం వద్ద ఆగిన కేటీఆర్, స్థానిక హోటల్‌లో నేతలతో కలిసి సామాన్యుడిలా టీ సేవించారు. ఈ సందర్భంగా స్థానికులతో సెల్ఫీలు దిగుతూ ఉత్సాహపరిచారు.

ఈ కార్యక్రమంలో రాజ్యసభ ఎంపి వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎంపి నామ నాగేశ్వరావు, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, కందాల ఉపేందర్ రెడ్డి, వనమా వెంకటేశ్వరరావు, మెచ్చా నాగేశ్వరావు, హరిప్రియ, చంద్రావతి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమలరాజు,రేగా కాంతారావు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

**కేటీఆర్ ర్యాలీలో వైసీపీ జెండాలు**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఖమ్మం జిల్లా పర్యటనలో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. బుధవారం జిల్లాలోని కూసుమంచి మండలం నాయకన్‌గూడెంలో కేటీఆర్ భారీ ర్యాలీ నిర్వహించారు. అయితే, ఈ ర్యాలీలో బీఆర్ఎస్ జెండాలతో పాటు ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఫొటోలు, వైసీపీ జెండాలు ప్రత్యక్షం కావడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. కేటీఆర్ రోడ్‌షోలో పాల్గొన్న కొందరు కార్యకర్తలు వైసీపీ జెండాలు ఊపుతూ "జై జగన్.. జై కేటీఆరు అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. వైసీపీ అభిమానులు తమ మోటార్ సైకిళ్లతో కేటీఆర్ కాన్వాయ్‌ను అనుసరిస్తూ ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు.ఇటీవలే వైఎస్ జగన్ పుట్టినరోజు వేడుకల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, కేటీఆర్ ఫొటోలు కనిపించగా, ఇప్పుడు కేటీఆర్ పర్యటనలో వైసీపీ జెండాలు రావడం రెండు పార్టీల మధ్య పెరుగుతున్న సాన్నిహిత్యానికి సంకేతమని విశ్లేషకులు భావిస్తున్నారు. తెలంగాణ రాజకీయాల్లో ముఖ్యంగా సరిహద్దు జిల్లాల్లో వైసీపీ అభిమానులు ఇలా బహిరంగంగా ఇతర పార్టీల ర్యాలీల్లో పాల్గొనడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.

# క్రీడాకారులకు క్రీడా స్ఫూర్తే ముఖ్యం

మొదటి పేజీ తరువాయి

అనంతరం మణుగూరు ప్రధాన కూడలి నుంచి సీఎం టార్చ్ ర్యాలీని మంత్రి వాకాటి శ్రీహరి ప్రారంభించారు. ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో క్రీడాకారులు, యువకులు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం ఏడూళ్ల బయ్యారం జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో జ్యోతి ప్రజ్వలన చేసి జాతీయ పతాకాన్ని మంత్రులు ఆవిష్కరించారు. జాతీయ కమిటీ పోటీల సందర్భంగా చిన్నారుల నృత్య ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది.అనంతరం బెలూన్లను గాలిలోకి వదిలి జాతీయ కబడ్డీ పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి వాకాటి శ్రీహరి మాట్లాడుతూ దేశం నలుమూలల నుంచి వచ్చిన క్రీడాకారులను ఉద్దేశించి "ఈస్ట్ ఆర్ వెస్ట్ ఇండియా ఇస్ ది బెస్ట్, ఈస్ట్ ఆర్ వెస్ట్ బయ్యారం ఇస్ ది బెస్ట్, భారత్ మాతాకీ జై" అంటూ నినాదాలు ఇచ్చారు. ఈ క్రీడా సంబురం చూస్తే సంక్రాంతి పండుగ ముందుగానే వచ్చినట్లుగా ఉందన్నారు. కబడ్డీ అనేది మన దేశంలోనే పుట్టిన సంప్రదాయ క్రీడ అని, మన మట్టిలో పుట్టిన ఈ ఆటలు మన సంస్కృతి, సువాసనను ప్రపంచానికి చాటుతాయని అన్నారు. కబడ్డీ చెమటతో, శ్రమతో ఆడే క్రీడ అని, గెలుపు, ఓటములు సహజమని, ప్రతి క్రీడాకారుడు క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొనాలని సూచించారు. దేశ చరిత్రలో తొలిసారిగా మారుమూల గిరిజన ప్రాంతమైన ఏడూళ్ళ బయ్యారం గ్రామంలో జాతీయస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం గర్వకారణమన్నారు. ఈ పోటీల ద్వారా బయ్యారం గ్రామం పేరు దేశవ్యాప్తంగా మారుమోగుతుందని తెలిపారు. బయ్యారానికి వచ్చిన క్రీడాకారులు ఇక్కడి ప్రజల మనసులు గెలుచుకొని వెళ్లాలన్నారు.అనంతరం మంత్రి (సీతక్క) మాట్లాడుతూ జాతీయస్థాయి కబడ్డీ పోటీలను బయ్యారం గ్రామంలో నిర్వహించేందుకు బాధ్యత తీసుకున్న కంది చారిటబుల్ ట్రస్ట్ సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ క్రీడా పోటీల నిర్వహణ కోసం వారు సుమారు ఆరు నెలల పాటు శ్రమించి, ఏర్పాట్ల నుంచి ఆతిథ్యం వరకు సమర్థవంతంగా



ని ం ్ వ హి ా ం చ ్ డ ్ ం అభినందనీయమన్నారు. దేశం నలుమూలల నుంచి వచ్చిన ( క ీ డ ా క ా ర ు ల ు గెలుపుఓటములను సమానంగా స్వీకరించి, అనుభవాన్ని సొంతం చేసుకోవాలని సూచించారు. చిన్నపాటి తప్పిదాలతో ఓడిపోయినప్పుడు నిరాశ చెందకుండా, గెలుపు ఇచ్చే ఆనందాన్ని, ఓటమి ఇచ్చే పాఠాలను జీవితానికి తీసుకెళ్లాలని తెలిపారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన చిన్నారులందరికీ ఆమె హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.అలాగే పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మారుమూల గిరిజన ప్రాంతమైన బయ్యారంలో జాతీయస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించటం ఎంతో సంతోషకరమన్నారు. గ్రామీణ స్థాయిలో యువతలో క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు ఈ తరహా పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఇప్పటికే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను విజయవంతంగా నిర్వహించామని, అదే విధంగా జాతీయస్థాయి పోటీలను కూడా సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహించేందుకు అన్ని విధాలా సహకరిస్తోందన్నారు.జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ దేశం నలుమూలల నుంచి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు వచ్చి జాతీయస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులకు ఇది మరచిపోలేని అనుభవంగా నిలుస్తుందని అన్నారు. ఈ పోటీల ద్వారా జిల్లా ఖ్యాతి దేశవ్యాప్తంగా మరింతగా పెరుగుతుందని, క్రీడల నిర్వహణలో జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తోందన్నారు.కార్యక్రమంలో జిలా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి, క్రీడా శాఖ అధికారి పరందామరెడ్డి, టోర్నమెంట్ అబ్జర్వర్ నిర్మల్ జంగ్దే,సర్పంచ్ చందర్రావు, కంది చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ కంది సుబ్బారెడ్డి, విశ్వ భరత్ రెడ్డి, తహసిల్దార్ గొంది గోపాల కృష్ణ, ఎంపీడీవో సంకీర్త్, ఎంపీఓ .వెంకటేశ్వరరావు క్రీడా శాఖ అధికారులు, విద్యాశాఖ అధికారులు, విద్యార్థులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా జడ్జిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా అటవీ శాఖ అధికారి

మొదటి పేజీ తరువాయి



ప్రధానాంశాలు :

**చట్టపరమైన హెచ్చరిక :**

నైలాన్ లేదా సింథటిక్ మంజాను తయారు చేయడం, విక్రయించడం, నిల్వ చేయడం లేదా వినియోగించడం పర్యావరణ పరిరక్షణ చట్టాలు మరియు వన్యప్రాణుల సంరక్షణ చట్టాల ప్రకారం నేరమని అధికారులు స్పష్టం చేశారు.

**నాన్-బెయిలబుల్ కేసులు :** నిషేధిత మంజా వినియోగం వల్ల పక్షులు, ప్రజలు లేదా వాహనదారులకు ప్రమాదం కలిగిన సందర్భాల్లో బాధ్యులపై కఠినమైన నాన్-బెయిలబుల్ సెక్షన్ల కింద కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు.

**కోర్టు ఆదేశాల అమలు :**

నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (చీ+ు) ఆదేశాల మేరకు పక్షల ప్రాణాలకు మరియు ప్రజల భద్రతకు ముప్పు కలిగించే ఏ రకమైన నైలాన్ / సింథటిక్ మంజా వినియోగంపైనా సంపూర్ణ నిషేధం అమల్లో ఉందని జడ్జి స్పష్టం చేశారు.

**అటవీ మరియు వన్యప్రాణుల రక్షణకు పూర్తి న్యాయ సహకారం :**

ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి రాజా గోపాల్ మాట్లాడుతూ, అటవీ సంరక్షణ, వన్యప్రాణుల రక్షణ మరియు పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన చట్టాల అమలులో అటవీ శాఖకు అవసరమైన అన్ని విధాల న్యాయపరమైన సహకారం మరియు మద్దతు జిల్లా న్యాయవ్యవస్థ నుంచి ఎల్లప్పుడూ అందించబడుతుందని భరోసా ఇచ్చారు.

**ప్రజలకు విజ్ఞప్తి :**

గాలిపటాలు ఎగురవేయడానికి కేవలం సాధారణ కాటన్ దారం (జశీశీఅ ఎ్ట్రతీమ్ఘు / ఝుఝు ఎ్ట్రతీమ్ఘు) మాత్రమే ఉపయోగించాలని, ప్రాణాంతకమైన చైనా / నైలాన్ మంజాను వాడి పక్షల మరియు పౌరుల ప్రాణాలకు ముప్పు తలపెట్టవద్దని అధికారులు ప్రజలను విజ్ఞప్తి చేశారు.

**సందేశం :**

"మీ పండుగ సరదా మరొక జీవికి మరణ శాసనం కాకూడదు. పర్యావరణహితమైన సాధారణ కాటన్ దారాన్ని మాత్రమే ఉపయోగించి పండుగను సురక్షతంగా జరుపుకుందాం."

పాల్గొన్న అధికారులు :

టాస్క్ ఫోర్స్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ (ఖీ=ా), ఖమ్మం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ (ఖీ=ా), ణ=ా, అటవీ శాఖ సిబ్బంది మరియు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం కప్ తో భవిష్యత్తుకు దారి






## యువత శక్తికి క్రీడలే పునాది

## మంత్రి వాకాటి శ్రీహరి

**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్) –** గ్రామీణ యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసి, రాష్ట్రస్థాయి అవకాశాల దిశగా నడిపించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూరదృష్టి గల ఆలోచనల ఫలితంగా రూపుదిద్దుకున్న సీఎం కప్ 2025ఉ26 కార్యక్రమం యువత భవిష్యత్తును మార్చే విప్లవాత్మక ప్రయత్నమని స్పోర్ట్స్ ఉ యూత్ సర్వీసెస్ మినిస్టర్ వాకాటి శ్రీహరి స్పష్టం చేశారు.బుధవారం మణుగూరు మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో సీఎం కప్ 2025ఉ26 కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించి క్రీడ జ్యోతిని వెలిగించిన అనంతరం మాట్లాడారు. గ్రామాల్లోని ప్రతి యువ క్రీడాకారుడికి రాష్ట్రస్థాయి వేదిక కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని.. సీఎం కప్ యువతకు క్రీడలను జీవిత లక్ష్యంగా మార్చుకునే గొప్ప అవకాశం అని తెలిపారు.అనంతరం పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మన నియోజకవర్గంలో క్రీడా ప్రతిభ కూడా వృథ కాకూడదని...ప్రతి గ్రామంలో యువత క్రీడల్లో ముందుకు రావాలని సీఎం కప్ క్రమశిక్షణతో కూడిన బలమైన, ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు బాట వేస్తుందన్నారు. కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పటేల్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు పాల్గొని ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో తహశీల్దార్ అద్దంకి నరేష్ ,ఎంపీడీఓ శ్రీనివాసరావు , ఎంపిఓ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, మండల మహిళా అధ్యక్షురాలు సౌజన్య, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి , యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సిరియాల చైతన్య నాయుడు సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, మండల ముఖ్య నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కార్యకర్తలు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# బీసీ సబ్ ప్లాన్ అమలుకు తహసిల్దార్‌కు వినతి పత్రం



**అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్) –** బీసీ సబ్ ప్లాన్‌ను చట్టబద్ధంగా అమల్లోకి తీసుకురావడం కోసం తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు అశ్వారావుపేట తాసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు తీన్మార్ మల్లన్న ఆదేశాలను అనుసరించి అశ్వారావుపేట మండల అధ్యక్షుడు పంబి ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు ఈ వినతి పత్రాన్ని తాసిల్దార్ కార్యాలయంలో సమర్పించారు. బీసీ సబ్ ప్లాన్ అమలుకు సంబంధించి అవసరమైన చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు.బీసీ సబ్ ప్లాన్ పేదల అభివృద్ధికి కీలకమని, దీనిని త్వరితగతిన అమలు చేయాలని పార్టీ నాయకులు చెప్పారు.ఈ కార్యక్రమం లో అశ్వారావుపేట మండల అధ్యక్షులు పంబి ప్రసాద్ గౌడ్, మాటూరి ప్రసాద్, వంశీగౌడ్, రమేశ్ నాయుడు పాల్గొన్నారు.

# వందేళ్లైనా ప్రజాదరణ తగ్గని ఏకైక పార్టీ సిపిఐ







**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** స్వాతంత్రోద్యమం నుంచి పురుడుపోసుకున్న భారత కమ్యూనిస్టు పార్టీ వందేళ్లైనా ప్రజాదనరాన తగ్గకుండా అజేయంగా నిలిచిందని, ప్రజా ఉద్యమాలతో భారత గడ్డపై మరో వందేళ్లైనా వన్నె తగ్గనివ్వబోమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్_ సాబీర్ పాషా అన్నారు. సిపిఐ శతవసంతాళ ముగింపు సందర్భంగా జనవరి 18న ఖమ్మం నగరంలో జరగనున్న బహిరంగసభ సందర్భంగా చేపట్టిన ప్రచారజాతా బుధవారం చుంచుపల్లి మండలం, గౌతంపూర్ సింగరేణి ప్రాంతానికి చేరుకుంది. ప్రచారజాతా బృందానికి సిపిఐ, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు ఘన స్వాగతం పలికారు. గౌతంపూర్ నుంచి రుద్రంపూర్, రామవరం, కొత్తగూడెం పోస్టాఫీసు మీదుగా చుంచుపల్లి మండలపరిధిలోని విద్యానగర్ వైపాస్ సెంటరుకు చేరుకుంది. ఈ సందర్భంగా ప్రధాన సెంటర్లలో జరిగిన సభల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి, ప్రచారజాతా బృందం నాయకులు ఎస్_ సాబీర్ పాషా మాట్లాడుతూ వందేళ్లుగా ప్రజలతో మమేకమై ప్రజాపోరాటాల్లో మడమతిప్పబోమని అదే సిపిఐకి బలమన్నారు. గ్రామీణ ఉపాధి హామీ చట్టం, సమాచార హక్కు చట్టం, అటవీ హక్కుల చట్టం వంటి అనేక చట్టాలు సిపిఐ పోరాట ఫలితాలేనన్నారు. జిల్లాలో భూపోరాటాలకు నాంది పలికి పేదలకు గూడు కల్పించామని తెలిపారు. పోడు సాగుచేసుకుంటున్న పేదలపక్షన పోరాడి భూములపై హక్కు కల్పించామన్నారు. రైతు, యువజన, విద్యార్థి, మహిళా ఉద్యమాలతో ప్రజలకు మరింత చేరువయ్యామన్నారు. నియోజకవర్గంలో సిపిఐకి తిరుగులేదని త్వరలో జరగనున్న కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో విజయదుందుభి మ్రోగిస్తామని స్పష్టం చేశారు. జాతా సందర్భంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్, శేషగిరిరావు, బందెల నర్సయ్య, డాక్టర్ జయశంకర్, తెలంగాతల్లి విగ్రహాలకు పూలమాలలు వేశారు, తెలంగాణ అమరవీరుల స్థూపానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు కల్లూరి వెంకటేశ్వర్లు, సారెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మ కుమారి, సలిగంటి శ్రీనివాస్, రేసు ఎల్లయ్య, జి.వీరాస్వామి, వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, ఫహీమ్, వంగ వెంకట్, వట్టికొండ మల్లికార్జున్ రావు, భూక్యా శ్రీనివాస్, నిమ్మల రాంబాబు, పాటి మోహన్ రావు, కొత్తూరు రవి, సుధాకర్, వాదే రాములు, నగేష్, గోపికృష్ణ, పెయ్యల రంగారావు, యూసుఫ్, ధర్మరాజు, బండి నర్సింహా, దుర్గ, సత్యనారాయణాచారి పాల్గొన్నారు.

# అనుమానాస్పద లింకులను ఓపెన్ చేయకండి

## ఇల్లందు సిఐ తాటిపాముల సురేష్




**ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్) –** మొబైల్ ఫోన్లో అనుమానాస్పద లింకులను ఓపెన్ చేయవద్దని ఇల్లందు పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ తాటిపాముల సురేష్ అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం వారి ఆధ్వర్యంలో సైబర్ సురక్షత –జాతీయ భద్రత అనే అంశంపై జరిగిన అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సిఐ ప్రసంగించారు.నేటి డిజిటల్ యుగంలో ప్రతి వ్యక్తి మొబైల్ ఫోన్, ఇంటర్నెట్, సోషల్ మీడియాను విస్తృతంగా వినియోగిస్తున్నాడని, అయితే అవగాహన లేకుండా వచ్చే మెసేజులు, లింకులు, కాల్స్‌ను వినియోగించడం ద్వారా ఫోన్ భద్రత కోల్పోయే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. తెలియని లింకులపై క్లిక్ చేయడం, అనుమానాస్పద యాప్‌లను డౌన్‌లోడ్ చేయడం, ఓటీపీలు ఇతరులతో పంచుకోవడం వంటివి సైబర్ నేరాలకు దారితీస్తాయని తెలిపారు.విద్యావంతుల నుండి నిరక్షరాస్యుల వరకు అందరూ ఈ సైబర్ మోసాలకు గురవుతున్నారని, ముఖ్యంగా ఆన్‌లైన్ మోసాలు, బ్యాంక్ ఫ్రాడ్‌లు, సోషల్ మీడియా హ్యాకింగ్, ఫేక్ మెసేజులు వంటి ఘటనలు రోజురోజుకు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. అందువల్ల టెక్నాలజీని ఉపయోగించే క్రమంలో అప్రమత్తంగా ఉండటం అత్యంత అవసరమని సూచించారు.విద్యార్థులు బలమైన పాస్‌వర్డ్లు ఉపయోగించడం, రెండు దశల ధృవీకరణ అమలు చేయడం, అధికారిక యాప్‌లనే వినియోగించడం, అనుమానాస్పద కాల్స్ లేదా మెసేజులను వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయడం వంటి జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. సైబర్ భద్రత వ్యక్తిగత అంశమే కాకుండా జాతీయ భద్రతతో కూడా ముడిపడి ఉందని, ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన చేసిన విలువైన సూచనలు తమకే పరిమితం కాకుండా తమ సమీప వ్యక్తులకు, కుటుంబ సభ్యులకు కూడా తెలియజేయాలని విద్యార్థులను కోరారు.ఈ అవగాహన కార్యక్రమం కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ప్రోగ్రాం ఆఫీసర్ టి. రాజు ఆధ్వర్యంలో నిర్వహించగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ ప్రభాకర్ రావు అధ్యక్షత వహించారు. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ తో బాధపడుతున్న చిన్నారి వైద్యానికి ఆర్థికం సాయం

## సమాచారం గ్రూప్ ఎనిమిదో వార్షికోత్సవం సందర్భంగా

## చిన్నారికి ఆర్థిక సహాయం అందజేసిన గ్రూప్ సభ్యులు



**భద్రాచలం ఆర్‌సి, సూర్య (మేజర్ న్యూస్)–** దుమ్ముగూడెం మండలం, బురవేముల గ్రామం కు చెందిన ముల్లపూడి సత్య భాస్కర్, ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తుంటాడు. అతనికి (5) ఐదు సంవత్సరాల బాబు ఉన్నాడు. పేరు ముళ్ళపూడి సేయన్స్ వీర, కాగా గత రెండు సంవత్సరాలుగా క్యాన్సర్ తో బాధపడుతున్నాడు. తండ్రి సత్య భాస్కర్, ప్రైవేట్ జాబ్ చేస్తున్నప్పటికీ, కొడుకు మీద ప్రేమతో ఇప్పటివరకు కొన్ని లక్షలు అప్పుచేసి వైద్యం చేయించాడు.ప్రస్తుతం వారి ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉన్న విషయం తెలుసుకొని నేడు "మన సమాచారం" గ్రూపు తరపున రూ 6500లు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సోమశేఖర్, గ్రూప్ అడ్మిన్ రాజా కిరణ్, శాంతరావు,రవి, గోపి, పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల్లో బిఆర్ఎస్ గెలుపు ఖాయం

**-బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తొ లకావత్ గిరిబాబు**

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -**



ఖమ్మం జిల్లాలో బుధ వారం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు బీఆర్ఎస్ పార్టీ బలపరచిన సర్పం చ్,ఉప సర్పంచ్ లకు ఆత్మీయ సన్మాన నిర్వహించారు.కార్యక్రమ అనంతరం మాజీ మంత్రి కేటీఆర్ ను వైరా నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా కేటీఆర్, రేగా కాంతారావు లు వైరా నియోజకవర్గ స్థితిగతులపై చర్చించారు.నియోజకవర్గం పరిధిలో బిఆర్ఎస్ పార్టీ క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పట్ల ప్రజలలో ఉన్న వ్యతిరేకతపై మాట్లాడారు.రైతాంగం యూరియా కొరకు పడుతున్న ఇబ్బందులపై మాట్లాడారు.బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని,అమలు కానీ ప్రభుత్వ హామీలను ప్రజలకు వివరించాలని కేటీఆర్ గిరిబాబు కి సూచించారు.త్వరలో జరగనున్న మున్సిపాలిటీ, స్థానిక సంస్థల జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం అనుసరించవలసిన వ్యూహాలను కేటీఆర్ సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తామని గిరిబాబు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ, స్థానిక సంస్థల ఎన్నికలలో జడ్పీటీసీ, ఎంపీటీసీ అత్యధిక స్థానాల్లో గెలుస్తుందని గిరిబాబు తెలిపారు.

# అంబులెన్స్ డ్రైవర్ల రెస్ట్ రూమ్‌ను ప్రారంభించిన సీఎంఓ

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-**



సింగరేణి కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్ నందు రెనోవేషన్ చేసిన అంబులెన్స్ డ్రైవర్స్ గదిని ప్రారంభించిన చీఫ్ మెడికల్ ఆఫీసర్ కుమార్, ఏఐటీయూసీ నాయ కులతో కలిసి మంగళవారం ప్రారంభించారు. కొత్తగూడెం కార్పొరేట్ పరిధిలో గల సింగరేణి మెయిన్ హాస్పిటల్ లో అంబులెన్స్ డ్రైవర్స్ రెస్ట్ తీసుకోవడం కోసం ఏర్పాటుచేసిన రూము పూర్తిగా దెబ్బ తినడం జరిగింది.ఈ విషయంపై ఏఐటియుసి అనుబంధ ప్రైవేట్ డ్రైవర్స్ యూనియన్ విజ్ఞప్తి మేరకు సింగరేణి సివిల్ అధికారులు, కాంట్రాక్టర్ ద్వారా అంబులెన్స్ డ్రైవర్ల రూమును ఇటీవల రెనోవేషన్ చేయించారు.ఈ గదిని చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్ చేతుల మీదగా, ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కే దబ్బూ కృష్ణ ఫర్ల ఆధ్వర్యంలో రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా సీఎం ఓ, యూనియన్ నాయకులు మాట్లాడుతూ అంబులెన్స్ డ్రైవర్ల రూముకు సకాలంలో మరమత్తులు చేయించిన సివిల్ అధికారులకు, అందుకు సహకరించి పని చేయించిన కాంట్రాక్టర్కు కృతజ్ఞతలు తెలియజేశారు. విధి నిర్వహణలో అసౌకర్యానికి గురికాకుండా ఉండటం కోసం వెయిటింగ్ సమయంలో పూర్తిస్థాయిలో రెస్ట్ తీసుకోవడం కోసం ఏర్పాటుచేసిన రెస్టు రూమును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సునీల , వెల్ఫేర్ ఆఫీసర్ అవినాష్, హాస్పటల్ సిబ్బందితోపాటు డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు జె. మధు కుమార్,నాయకులు రాకేష్,చందర్,రవి, సురేష్,నవీన్,సద్దాం,ధన భద్రం తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే.

**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-**



టేకులపల్లి మండలం ముత్యాలంపాడు క్రాస్ రోడ్ రైతు వేదిక లో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం. కనకయ్య బుధవారం పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడారు. పేదింటి ఆడబిడ్డ పెళ్లి, భారం కాకుండా, కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా తల్లి తండ్రులకు ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందజేస్తుందన్నారు. మండలంలోని 82 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి ద్వారా ఎనభై రెండు లక్షల తొమ్మిది వేల అయిదు వందల పన్నెండు రూపాయల వ్యయంతో కూడిన చెక్కులను అందజేస్తున్నట్లు తెలిపారు. ముఖ్య మంత్రి సహాయ నిధిద్వారా 15 మంది లబ్ధిదారులకు రూ 4,50,000ల వ్యయంతో కూడిన చెక్కులను పంపిణీ చేశామన్నారు. పేదలకు, ప్రకృతి వైపరీత్యాలు లేదా, తీవ్రమైన వ్యాధుల బారిన పడినవారికి ఆర్థిక సహాయం అందించే ఒక నిధి, దీని కింద దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలు, తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తులు, వికలాంగులు, ప్రకృతి వైపరీత్యాల బాధితులకు సహాయం ఉపయోగపడుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పేద ప్రజలను ఆదుకుంటూ గ్రామాల్లో అభివృద్ధి పనులను చేపట్టినట్లు తెలిపారు.మొన్న జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇల్లందు నియోజకవర్గంలో 138 స్థానాలకు గాను 101 అత్యధిక స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుందన్నారు.రానున్న రోజుల్లో మరింత గ్రామాలను అభివృద్ధి చేసుకునే విధంగా ,నూతన సర్పంచులు అందరూ పనిచేస్తారని విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో టేకులపల్లి మండల తాసిల్దార్ లంకపల్లి .వీరభద్రం , నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్ ,తాజా, మాజీ ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత మన అందరి బాధ్యత

**-ప్రాణం అన్నింటికంటే విలువైనది..**

**- చేతులెత్తి దండం పెట్టి వినూత్న ప్రదర్శన నిర్వహిస్తు వాహనదారులకు అవగాహన కలిగిస్తున్న ఎం.వి.ఐ సంగం వెంకట పుల్లయ్య**

**భద్రాచలం ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్) -**





రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా రవాణా శాఖ భద్రాచలం యూనిట్ కార్యాలయం ఆధ్వర్యంలో, కార్యాలయానికి వచ్చిన దరఖాస్తుదారులు మరియు ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించ బడింది. అంతేకాకుండా వచ్చిపోయే వాహనదారు లకు రోడ్డు నిబంధనలు హెల్మెట్ , షీట్ బెల్ట్ ధరించాలని రెండు చేతులెత్తి దండం పెడుతూ వినూత్న ప్రదర్శన నిర్వహించి ప్రమాదాల భారీ నుండి తమ ప్రాణాల్ని కాపాడుకోవాలని తమ కుటుంబాలకు అన్యాయం చేయవద్దని ఎం వి ఐ సంఘం వెంకటపుల్లయ్య రోడ్డు భద్రతపై అవగాహన తమ కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య మాట్లాడు తూ, రోడ్డు ప్రమాదాల్లో అధికంగా ప్రాణ నష్టం సంభవించడానికి అతివేగం, నిర్లక్ష్య ధోరణి మరియు ట్రాఫిక్ నిబంధనలను పాటించకపోవడమే ప్రధాన కారణాలుగా పేర్కొన్నారు.వాహనదారులు తప్పనిసరిగా తమ ప్రాణ రక్షణకుహెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించాలనీ, మద్యం సేవించి వాహనం నడపకూడదనీ సూచించారు. రోడ్డు భద్రత అనేది ఒక్క వ్యక్తి బాధ్యత మాత్రమే కాకుండా, ప్రతి పౌరుడు సమాజ హితాన్ని దృష్టిలో ఉంచుకొని పాటించాల్సిన సామూహిక కర్తవ్యమని తెలిపారు."వేగం కంటే ప్రాణం విలువైనది" అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ గుండెల్లో నిలుపుకొని, బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ అవగాహన సదస్సులో కానిస్టేబుల్ శివయ్య, సిబ్బంది భీముడు తదితరులు పాల్గొనగా, దరఖాస్తుదారులు మరియు ఆటో డ్రైవర్లు రోడ్డు భద్రతకు సంబంధించిన ముఖ్యమైన అంశాలపై అవగాహన పొందారు.

# ట్రాఫిక్ రూల్స్‌ను పాటిద్దాం

**- రోడ్డు ప్రమాదాలను నివారిద్దాం**

**-ఆర్టిఏ అధికారులు.**

**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)-**



మండల కేంద్రంలోని పీఎం శ్రీ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో బుధవారం రోడ్డు భద్రత మాసోత్సవాలు 2026 సందర్భంగా రవాణా శాఖ అధికారులు ఎండి .ఫరూక్, రాజశేఖర్ రెడ్డి పాఠశాలను సందర్శించారు.పాఠశాలలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మనదేశంలో మోటార్ వాహనాలు విపరీతంగా పెరుగుతున్న సందర్భంగా రహదారి ప్రమాదాలు నానాటికి పెరుగుతున్నాయని ఈ ప్రమాదాలలో 18 సంవత్సరాల నుండి 45 సంవత్సరాలలోపు ఉన్న పౌరులు ఎక్కువమంది ఉన్నారని, సంవత్సరం మొత్తం లో చనిపోతున్న వారిలో 40 శాతం మంది రోడ్డు ప్రమాదాల వల్లే చనిపోతున్నారని తెలియజేశారు. ఇలా చనిపోయిన వారి కుటుంబ సభ్యులు అనాధలవుతున్నారని రోడ్డు ప్రమాద నివారణకు ట్రాఫిక్ రూల్స్ ను పాటించాలని అని తెలియజేస్తూ పిల్లలకు కొన్ని సూచనలు చేశారు.అతివేగం ప్రమాదకరం, హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయకూడదు.డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా మోటార్ వాహనాలు నడపరాదు.సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపరాదు.సీట్ బెల్టు పెట్టుకొని వాహనాన్ని నడపాలి. వాహనం నడిపేటప్పుడు పక్కవారితో సంభాషించకూడదు.కదులుతున్న వాహనాన్ని ఎక్కరాదు. సరైన కండిషన్ లేని వాహనాలు నడపవద్దు ఆయన అన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు యోగితావేణి మాట్లాడుతూ రోడ్డు భద్రత మాస ఉత్సవాల సందర్భంగా పిల్లలు రోడ్లపై ప్రయాణించేటప్పుడు రోడ్డుకి ఎడమవైపున నడవాలి. జీబ్రా క్రాసింగ్ వద్ద రోడ్డు దాటాలి.రోడ్డుపై నడిచేటప్పుడు గుంపులుగా, సెల్ ఫోన్ మాట్లాడుతూ నడవద్దు.పిల్లలు స్కూల్ కి వచ్చేటప్పుడు సైకిలను జాగ్రత్తగా నడపాలి.రోడ్ భద్రతా నియమాలు పాటించాలని, మీ కుటుంబాలకు, స్నేహితులకు, ప్రజలకు తెలియజేయాలని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శేఖర్, విక్టోరియా మహారాణి ,రాందాస్ పాల్గొన్నారు.

# మౌంట్ ఎవరెస్ట్ శిఖర అధిరోహణకు ఆర్థిక సహాయం కోరుతూ

**-ముఖ్యమంత్రిని కలిసిన బర్మావత్ మోతికుమార్.**

**సత్తుపల్లి సూర్య దినపత్రిక. జనవరి 7.**

హైదరాబాద్, నా ఖమ్మం జిల్లా. సత్తుపల్లి నియోజకవర్గ శాసన సభ్యురాలు.డా. మట్ట రాఘమయి దయానంద్ సహాయ సహకారాలతో. ఈరోజు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ని అథ్లెట్ మౌంటెనియర్ బర్మావత్ మోతికుమార్ ప్రపంచంలోనే అత్యున్నత శిఖరం మౌంట్ ఎవరెస్ట్‌ను అధిరోహించేందుకు అవసరమైన ప్రభుత్వ సహాయాన్ని కోరుతూ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మోతికుమార్ తన జీవిత నేపథ్యాన్ని, కఠిన పరిస్థితుల్లో సాగుతున్న తన ప్రయాణాన్ని ముఖ్యమంత్రి కి వివరించారు. అత్యంత నిరుపేద కుటుంబానికి చెందిన మోతికుమార్ తల్లిదండ్రులు పండ్ల విక్రయంతో జీవనం కొనసాగిస్తున్నారని, స్వంత నివాస గృహం కూడా లేక అనేక ఇబ్బందులను ఎదుర్కొంటూ, అనేక అడ్డంకులను అధిగమిస్తూ పర్వతారోహణ రంగంలో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఆయన ఆఫ్రికా ఖండంలో అత్యున్నత శిఖరం మౌంట్ కిలిమంజారో (5,895 మీటర్లు), యూరప్ ఖండంలో అత్యున్నత శిఖరం మౌంట్ ఎల్బ్రస్ (5,642 మీటర్లు)ను విజయవం తంగా అధిరోహించినట్లు పేర్కొన్నారు. ఇప్పుడు ప్రపంచంలోనే అత్యున్నత శిఖరం మౌంట్ ఎవరెస్ట్ (8,849 మీటర్లు)ను అధిరోహిం చడమే తన జీవిత లక్ష్యమని తెలిపారు. ఈ ఘనత ద్వారా తెలంగాణ రాష్ట్రానికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడంతో



పాటు రాష్ట్రంలోని నిరుపేద యువతకు స్ఫూర్తిగా నిలవాలనే ఆశయంతో ఈ సాహస యాత్రను చేపడుతున్నట్లు మోతికుమార్ వెల్లడించారు. మోతికుమార్ విజ్ఞప్తికి స్పందించిన గౌరవ ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందిస్తూ, అవసరమైన సహకారం అందించేందుకు సంబంధిత అధికారులకు సూచనలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి శాసన సభ్యురాలు శ్రీ మట్టా రాగమయి కూడా పాల్గొని, మోతికుమార్ ఎవరెస్ట్ యాత్రకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మోతికుమార్ గౌరవ ముఖ్యమంత్రి కి మరియు సత్తుపల్లి శాసనసభ్యులు శ్రీ మట్టా రాగమయి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన కార్పోరేటర్ మేడారపు



**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్:**

రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డిని ఖమ్మం నగరం 16వ డివిజన్ కార్పొరేటర్ మేడారపు వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. గురువారం ఖమ్మం నుంచి కాంగ్రెస్ కార్పొరేటర్లు హైదరాబాద్ వెళ్లిన నేపథ్యంలో సీఎంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, కాంగ్రెస్ యువ నాయకుడు తుమ్మల యుగంధర్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన కార్పొరేటర్ రాపర్తి శరత్



**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్:**



రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డిని ఖమ్మం నగరం 50వ డివిజన్ కార్పొరేటర్ రాపర్తి శరత్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగు చ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలి పారు. గురువారం ఖమ్మం నుంచి కాంగ్రెస్ కార్పొరేటర్లు హైదరాబాద్ వెళ్లిన నేపథ్యంలో సీఎంతో పాటు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, కాంగ్రెస్ యువ నాయకుడు తుమ్మల యుగంధర్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# అగ్ని ప్రమాదానికి గురైన కుటుంబానికి ఫర్నిచర్ వితరణ

**-రూ 10 వేలు విలువ కలిగిన ఫర్నిచర్ అందజేసిన చీదరాల సుబ్బారావు దంపతులు**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

మోక్షత ఫర్నిచర్, హోమ్నీడ్స్ యజమాని దంపతులు తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఇటీవల పెనుబల్లి గ్రామంలో అగ్ని ప్రమాదానికి గురై ఒకే ఇంటిలో అన్నదమ్ములు పానేం వెంకటేశ్వరావు, పానెం ప్రకాష్ ఇంటిలో అన్ని రకాల వస్తుసామాగ్రి అగ్నికి ఆహుతై కట్టు బట్టలతో నిలుచున్నారు. కూలి పనులు చేసుకుని జీవించే ఆ కుటుంబానికి దాతలు ముందుకు వచ్చి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారు. ఈ క్రమంలో విఎం బంజర్ గ్రామం కొత్తగూడెం రోడ్డులోని మోక్షత ఫర్నిచర్ అండ్ హోం నీడ్స్ యజమాని చీదరాల సుబ్బారావు దంపతులు బాధిత కుటుంబాలకు సుమారు రూ.10 వేలు విలువ కలిగిన ఫర్నిచర్ గ్యాస్ స్టవ్, సీలింగ్ ఫ్యాన్, కుక్కర్, కుర్చీలు, వాటర్ క్యాన్, లను బాధితులు పానేం వెంకటేశ్వరావు,రాణి దంపతులకు అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా బాధిత





కుటుంబ సభ్యులు సుబ్బారావు దంపతులకు కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మాజీ ఉప సర్పంచ్ పానెం నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ సెక్రటేరియట్

**సత్తుపల్లి. సూర్య దినపత్రిక జనవరి 7.**



రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రివర్యులు గౌ. శ్రీ దామోదర్ రాజానర్సింహా ని సెక్రటరియేట్ లోని వారి ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మరియు రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్.లిగౌరవ మంత్రి తో కల్లూరులో ఏర్పాటు చేస్తున్నటువంటి హాస్పటల్స్ ప్రారంభోత్సవం గురించి మరియు డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలని తద్వారా సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు మేలు జరుగుతుది అని ఎమ్మెల్యే తెలియజేసినారు. సానుకూలంగా స్పందించిన గౌరవ మంత్రి గారు త్వరలోనే నిర్ణయం తీసుకుంటానని చెప్పడం జరిగింది.

# జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌ను కలసిన ఏఎంసి ఆనంద్ బాబు

**సత్తుపల్లి. సూర్య దినపత్రిక. జనవరి 7.**



ఇటీవల జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక ల్లో గెలుపొందిన నవీన్ యాదవ్ సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు బుధవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. గెలుపు పట్ల అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నవీన్ యాదవ్ మాట్లాడుతూ సత్తుపల్లి టీం శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, కాంగ్రెస్ యూత్ సభ్యులు అందరూ కలిసి నా గెలుపు కోసం చాలా కృషి చేసి గెలిచే వరకు వెంట ఉండి,గెలిపించారని సత్తుపల్లి కాంగ్రెస్ టీంకు అభినందనలు తెలియజేశారు. అందరూ కలిసి సమిష్టిగా నాకోసం ప్రచారం చేసి గెలిపించారని తెలిపినారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకుడు మట్టా చెన్నారావు ఉన్నారు.

# కాకర్లపల్లి గ్రామం లో పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ

**సత్తుపల్లి. సూర్య దినపత్రిక. జనవరి 7.**



సత్తుపల్లి మండల పరిధిలో ని కాకర్లపల్లి గ్రామం లో 12వ వార్డు సభ్యురాలు హెచ్చు పుష్పలత రమేష్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికుల కు నూతన వస్త్రాలు బహుకరణ డ్రైనేజీ అడ్డంకులను తొలగించి ఊరుని శుభ్రపరిచే పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి 11వ వ వార్డ్ సభ్యులు అంబోజి నాగేశ్వరరావు గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## టిజి గ్రామీణ బ్యాంక్ సేవలను వినియోగించుకోవాలి

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....



తెలంగాణ గ్రామీణ బ్యాంకు సేవలు సద్వినియోగం చేసుకోవాలని బ్యాంక్ మేనేజ్ సురేష్ అన్నారు. బుధవారం ఆ శాఖ ఖమ్మం రీజియన్ మేనేజర్, నా పాటు సౌజన్యంతో మండల పరిధిలోని టేకులపల్లి గ్రామంలో కళా జాతర నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి జీవనజ్యోతి, ప్రధానమంత్రి సురక్ష బీమా, హెల్త్ ఇన్సూరెన్స్, రైతు పంట రుణాలు, ఎడ్యుకేషన్ లోన్, హౌసింగ్ లోన్, గోల్డ్ లోన్స్, ముద్ర వంటి బ్యాంకు పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పథకాల వివరాలకు కోసం దగ్గరలో ఉన్న బ్యాంకులు సంప్రదించవచ్చని సూచించారు.

## వీబీ జీరామ్ జీ పథకం రద్దుకై ఉద్యమించాలి

-సిపిఎం.వైరాడివిజన్ కార్యదర్శిభూక్యవీరభద్రం పిలుపు

వైరాసూర్య ఆర్సీః

యూపీఏ ప్రభుత్వ ఆ యూపీఏ ప్రభుత్వ హ యాంలో వామపక్షల సహకారంతో తీసుకొచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ప్రస్తుత మోడీ బిజెపి ప్రభుత్వం రద్దుచేసి వీబీ జీరాంజీ పథకాన్ని తీసుకొచ్చిందని పేదలకు హాని చేసే ఈ పథకాన్ని రద్దుకై కేంద్ర ప్రభుత్వంపై ఉద్యమించాలని ప్రజలు వ్యవసాయ కార్మికులను సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం పిలుపునిచ్చారు. వైరా మండలం విప్పలమడక గ్రామంలో రుద్రాక్షల వెంకటాచారి అధ్యక్షతన జరిగిన శాఖ సమావేశంలో భూక్యా వీరభద్రం పాల్గొని మాట్లాడుతూ విబి రాంజీ పథకాన్ని వెంటనే రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. పేద ప్రజలకు వ్యవసాయ కార్మికులకు ఆసరాగా ఉన్న మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయడం పేదల, వ్యవసాయ కార్మికుల జీవనోపాధిని దెబ్బతీయడమేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న పేద ప్రజల, వ్యవసాయ కార్మికుల, కార్మిక రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ అన్ని వర్గాల ప్రజలు పోరాటాలకు రావాలని ఆయన కోరారు. పేదల వ్యవసాయ కార్మికుల పని భద్రతకు విఘాతం కలిగించే విబి జి రాంజీ 2025 పథకాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం వైరా మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, సిపిఎం డివిజన్ నాయకులు తోట నాగేశ్వరరావు, గ్రామ శాఖ కార్యదర్శి గరిదేపల్లి సుబ్బారావు, వెదుళ్ళ పుల్లయ్య, ముత్తమాల విజయరాజు, మేడ రాంబాబు, గరిదేపల్లి శ్రీనివాసరావు, గరిదేపల్లి పుల్లారావు, సత్తెనపల్లి శివ, వెదుళ్ళ నాగేశ్వరరావు, గరిదేపల్లి అనిల్, మార్కాపురం కళావతి, రుద్రాక్షల రవి, వెదుళ్ళ కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు

## అక్రమ ఫైనాన్స్ చేస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకున్న టాస్క్ఫోర్స్ పోలీసులు

ఖమ్మం (సూర్య బ్యూరో):

అధిక వడ్డీలతో అక్రమ ఫైనాన్స్ చేస్తున్న వ్యక్తులను అదుపులో తీసుకొని ఖమ్మం ఖానాపురం హవేలీ పోలీసులు అప్పగించినట్లు టాస్క్ ఫోర్స్ ఏసీపీ సత్యనారాయణ తెలిపారు. చట్టవిరుద్ధంగా అధిక వడ్డీతో గిరిగిరి ఫైనాన్స్ చేస్తున్నారనిదానవాయిగూడెంకు చెందిన బాధితులు ఇచ్చిన సమాచారం మేరకు సారథి నగర్ కు చెందిన శివ కుమార్, బానోత్ దీపా కుమారి అనే వ్యక్తులను అదుపులో తీసుకొని అక్రమ ఫైనాన్స్కు సంబంధించిన ప్రంసరీ నోట్లు, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నామని, స్వాధీనం చేసుకున్న సొత్తుతో పాటు పరారీ వున్న వ్యక్తి పై అవసరమైన చర్యల కోసం ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ కు అప్పగించినట్లు తెలిపారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన పర్వతారోహకుడు

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....



మౌంట్ ఎవరెస్ట్ శిఖర అధిరోహణకు ఆర్థిక సహాయం కోరుతూ వియం బంజర వాసి బర్మావత్ మోతికుమార్ మంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. సత్తుపల్లి నియోజకవర్గ శాసన సభ్యురాలు డా మట్ట రాఘమయి దయానంద్ సహాయ సహకారాలతో బుధవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని అథ్లెట్ మౌంటెనియర్ బర్మావత్ మోతికుమార్ ప్రపంచంలోనే అత్యున్నత శిఖరం మౌంట్ ఎవరెస్ట్ను అధిరోహించేందుకు అవసరమైన ప్రభుత్వ సహాయాన్ని కోరుతూ మర్యాదపూర్వకంగా కలిశారు.ఇప్పటికే మోతి ఆఫ్రికా ఖండంలో అత్యున్నత శిఖరం మౌంట్ కిలిమంజారో యూరప్ ఖండంలో అత్యున్నత శిఖరం మౌంట్ ఎల్బ్రస్ ను విజయవంతంగా అధిరోహించినట్లు తెలిపాడు. ఇప్పుడు ప్రపంచంలోనే అత్యున్నత శిఖరం మౌంట్ ఎవరెస్ట్ (8,849 మీటర్లు)ను అధిరోహించడమే తన జీవిత లక్ష్యమని తెలిపారు. ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ విజ్ఞప్తికి స్పందించిన ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందిస్తూ, అవసరమైన సహకారం అందించేందుకు సంబంధిత అధికారులకు సూచనలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ లు మోతికుమార్ ఎవరెస్ట్ యాత్రకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

# సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

ఖమ్మం (సూర్య బ్యూరో):




పార్ట్ టైమ్ ఉద్యోగాల పేరుతో సైబర్ నేరగాళ్లు మోసం చేస్తున్నారని సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ నరేష్ అన్నారు.సైబర్ జాగృక్త దివస్ కార్యక్రమంలో భాగంగా బుధవారం మ్యాక్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్ కాలేజ్ విద్యార్థులకు సైబర్ క్రైమ్ పోలీసుల ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా 1. Dating Apps, 2. Cyber Bulling, 3. Cyber Stalking, 4. Matrimonial Frauds 5. CSEAM Frauds గురించి WhatsApp Telegram మరియు సోషల్ మీడియా ద్వారా ప్రజలకు పంపి ఈ పథకం ద్వారా లాభమ్ పొందుతారని ప్రలోభపెడతారు. ఒకసారి అప్లికేషన్ ఇన్స్టాల్ చేసిన తరువాత వినియోగదారుడి ఫోన్ లో గల ఫోటోలు, బ్యాంక్ వివరాలు, చోరీ చేస్తున్నది. WhatsApp లో అనుమానాస్పద లింకులు క్లిక్ చెయ్యరాదు. ఓటిపి లు ,బ్యాంక్ వివరాలు షేర్ చేయకండి. సైబర్ నేరస్తులు పార్ట్ టైమ్ ఉద్యోగాల పేరుతో Meesho, Flipkart, Amazan, పేర్ల ను వాడుతూ, WhatsApp Telegram ద్వారా,తక్కువ సమయం లో, డబ్బు సంపాదించవచ్చని, నమ్మకం కలిగిస్తారు. అనధికార లింకులు , గ్రూప్ లు ,ఇలాఖ ల పై నమ్మకం పెట్టుకోవద్దని తెలిపారు. కార్యక్రమం లో , సైబర్ క్రైమ్ SI రంజిత్ కుమార్ , హెడ్ కానిస్టేబుల్ ఎం ప్రసాద్, MAX institute of pharmaceutical sciences కాలేజ్ ఛైర్మన్ బి . సత్యనారాయణ ,వైస్ ఛైర్మన్ ఎమ్ . రాజీవ్ కుమార్, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కాల్వవొడ్డు మున్నేరు వంతెన పై కార్లు, ఆటోల రాకపోకలకు అనుమతి

: ట్రాఫిక్ ఇన్స్పెక్టర్

ఖమ్మం సూర్య టౌన్ న్యూస్



సంక్రాంతి పండుగ సందర్భంగా వాహనాల రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో ఖమ్మం పరిసర ప్రాంతాలతో పాటు చుట్టుపక్కల జిల్లాలకు వెళ్ళే ప్రయాణికులకు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా నేటి నుండి జనవరి 20 వరకు నగరంలోని కాల్వవొడ్డు మున్నేరు పాత వంతెన పై కార్లు, ఆటోల రాకపోకలకు తాత్కాలికంగా అనుమతిస్తున్నట్లు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు. ఖమ్మంలో కేవలం బైపాస్ బ్రిడ్జ్ మీద ఎక్కువ ట్రాఫిక్ వెళ్లడం వలన సాధారణ ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్న నేపథ్యంలో కాలవొడ్డు మున్నేరు పాత బ్రిడ్జ్ పైన నుండి ఆటోలు, కార్లు కూడా అనుమతించడం జరుగుతుందని, కావున ప్రజలందరూ గమనించగలరని అన్నారు. కేబుల్ బ్రిడ్జ్ అప్రోచ్ రోడ్ కొరకు రెండు వైపులా తవ్వి ఉన్నందున ప్రజలు ఇరుకు మార్గంలో ప్రయాణించేటప్పుడు జాగ్రత్తలు పాటిస్తూ ప్రయాణించాలని సూచించారు.

## మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

వేంసూరు సూర్య మేజర్ న్యూస్

వేంసూరు మండలం అడసర్లపాడు గ్రామానికి చెందిన నీలపాల రాఘవేంద్రఇటీవల కాలంలో అనారోగ్యంతో అకాల మరణం పొందిన చిరకాల స్నేహితుని కుటుంబానికి అండగా మేమున్నామంటూ ముందుకువచ్చి మైత్రి అన్న మాటకు సరైన నిర్వచనాన్ని అందించారు సాటి మిత్రులు..మిత్రుని కుటుంబానికి అండగా నిలవాలని మిత్రులు సంకల్పించారు.రూ.73200 సేకరించిన నగదును మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా పలువురు స్నేహితులు మాట్లాడుతూ లోకంలో స్నేహానికి మించిన బంధం మరొకటి లేదని అందరితో మమేకమై కలివిడిగా కష్టసుఖాలను పాలుపంచుకునే ఆప్త మిత్రుడు దూరమవ్వడం చాలా బాధాకరమన్నారు. భౌతికంగా మా మధ్య లేకపోయినా అతని భావాలు మాపై చూపించిన ఆధారాభిమానాలు ఏ నాటికి చెరగని స్మృతులుగా మా మధ్య మెదలాడుతూనే ఉంటాయన్నారు. మిత్రుడు కుటుంబానికి ఎల్లవేళలా తమవంతుగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు...



# సైబర్ నేరాలతో పాటు రోడ్డు భద్రతపై విద్యార్థులకు పూర్తి అవగాహన

**-ఉండాలని వైరా ఇంచార్జ్ ఏసిపి వసుందర యాదవ్ అన్నారు.**



**వైరా-సూర్య మేజర్ న్యూస్**

వైరా మండలం, ముసలిమడుగులోని గిరిజన సంక్షమ పాఠశాల విద్యార్థులకుసైబర్ నేరాలు, రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు వైరా పోలీసు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఏసిపి మాట్లాడుతూ ఆకర్షణీయమైన ప్రకటనలతో సైబర్ నేరగాళ్లు చేస్తున్న మోసాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డిజిటల్ అరెస్ట్ పేరుతో జరుగుతున్న మోసాల పట్ల మరింత జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. అదేవిదంగా నకిలీ ఆన్లైన్ ట్రేడింగ్ యాప్లు, వెబ్ సైట్లు రూపొందించి, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వస్తాయని, వాట్సాప్. టెలిగ్రామ్, ఫేస్బుక్, ఇమెయిల్ ద్వారా లింక్ పంపుతూ.. మోసపూరిత వాగ్దానాలతో చేసి డబ్బు బదిలీ చేయించుకుని మోసం చేశారని పోలీస్ స్టేషన్లకు ఫిర్యాదులు వస్తున్నాయని, అలాంటి మోసపురిత ఆఫర్లను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. ఎవరైనా వీడియో కాల్, వాట్సాప్ లేదా మెసేజ్ ద్వారా పెట్టుబడి పెట్టమని ఒత్తిడి చేస్తే వెంటనే కాల్ కట్ చేసి పిర్యాదు చేయాలని అన్నారు. ఈ సందర్బంగా విద్యార్థులకు డేటింగ్ యాప్ ప్రమాదాలు, సైబర్ వేధింపులు, ఆన్లైన్ మోసాలు, పిల్లల ఆన్లైన్ భద్రత వంటి కీలక సైబర్ ముప్పుల గురించి వివరించారు. సురక్షతమైన డిజిటల్ సాంకేతికతను బాధ్యతాయుతంగా ఉపయోగించడం, సైబర్ నేరాల పట్ల వెంటనే ఫిర్యాదు చేయడంపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు.

అదేవిదంగా రోడ్డు భద్రతకు సంబంధించి.. హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం, అతివేగాన్ని నియంత్రించడం, డ్రైవింగ్ చేసేటప్పుడు మొబైల్ ఫోన్ వాడకపోవడం, మద్యం సేవించి వాహనం నడపకపోవడం, పాదచారులను గౌరవించడం, ట్రాఫిక్ నిబంధనలను పాటించడం వంటి అంశాల ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు.తమ స్నేహితులకు, కుటుంబ సభ్యులలో అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు.


# ముున్సిపల్ ఓటర్ జాబితాపై అభ్యంతరాలను పరిష్కరించాలి

**-రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని**

**-మున్సిపల్ ఓటర్ జాబితా తదితర అంశాలపై ఎన్నికల సంఘం కమీషనర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**





**ఖమ్మం (సూర్య బ్యూరో):** మున్సిపల్ ఓటర్ జాబితాపై అభ్యంతరాలు, ఫిర్యాదులను నిర్ణిత గడువులోగా పరిష్కరి ంచాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని అన్నారు.మున్సిపల్ ఓటర్ జాబితా తదితర అంశాలపై జిల్లాల కలెక్టర్లు, అధికారులతో రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్, హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బుధవారం సమీక్షంచగా, ఇట్టి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి కలెక్టరేట్ నుండి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ జిల్లాల వారీగా ఓటరు జాబితాలపై వచ్చిన అభ్యంతరాల వివరాలను సమీక్షంచి మాట్లాడుతూ, ఈ నెల 12 వ తేదీ నాడు వార్డుల వారిగా ఫోటో ఎలక్టరోల్స్ జాబితా ప్రచురించడంతో పాటు, 13వ తేదీన డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాలను ప్రచురిస్తామని తెలిపారు. 16వ తేదీన తుది పోలింగ్ కేంద్రాల వివరాలను ప్రచురించి, పోలింగ్ కేంద్రాల వారీగా ఫోటో ఎలక్టరోల్స్ ప్రచురిస్తామని వెల్లడించారు. అభ్యంతరాలు, ఫిర్యాదులను క్షత్రస్థాయిలో పారదర్శకంగా పరిశీలించి, పరిష్కరించాలని ఆదేశించారు. 2025 సంవత్సరం సంబంధించి 3వ సప్లిమెంటరీ ఓటరు జాబితా నవంబర్ 15వ తేదీన విడుదలైందని, దాని ప్రకారం పట్టణాలలో వార్డుల వారీగా డ్రాఫ్ట్ ఓటరు జాబితా జనవరి 1వ తేదీన విడుదల చేశామని తెలిపారు. అవసరమున్న అన్నిచోట్లా వెబ్ కాస్టింగ్ కు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల కమీషనర్ అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, జిల్లాలో ఓటర్ జాబితా లపై 192 అభ్యంతరాలు రాగా, ఇప్పటికి 129 అభ్యంతరాలను పరిష్కరించినట్లు, మిగులు ఫిర్యాదులను నిర్ణీత సమయంలో పరిష్కరించ నున్నట్లు తెలిపారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఉన్న సిబ్బంది డాటాను మునిసిపల్ ఎన్నికల లోను తీసుకోనున్నట్లు అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, మున్సిపల్ కమీషనర్లు శ్రీనివాస రెడ్డి, సంపత్, నర్సింహ, రామచందర్ రావు, అధికారులు, పాల్గొన్నారు.

# కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు: ఇన్స్పెక్టర్ శ్రీహరి

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**



కోడి పందేలు నిర్వహించిన, ఇసుక అక్రమ రవాణా చేసిన కఠిన చర్యలు తప్పవని సత్తుపల్లి ఇన్స్పెక్టర్ శ్రీహరి తెలిపారు.పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందేలు, పేకాట జరగకుండా తీసుకుంటున్న చర్యలలో భాగంగా గతంలో సత్తుపల్లిలో కోడి పందేలు, జూదం నిర్వహించిన వారిని, అదేవిదంగా ఇసుక క్రమ రవాణా చేస్తూ పట్టుబడిన వారికీ కౌన్సిలింగ్ నిర్వహించి తహసిల్దార్ ఎదుట 17 మందిని బైండోవర్ చేసినట్లు పేర్కొన్నారు. సంక్రాంతి సంబరాలను పురస్కరించుకొని చైనా మాంజాను విక్రయించే దుకాణాలు, గోదాంలు, మార్కెట్లపై ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తామన్నారు. చైనా మాంజాను ఉపయోగించి గాలిపటాలు ఎగురవేసే సమయంలో అనేక పక్షులు, పశువులు, ప్రజలు, ముఖ్యంగా బైక్లపై ప్రయాణించే వారు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. చైనా మాంజాను విక్రయించడం, కొనుగోలు చేయడం పర్యావరణ పరిరక్షణ చట్టం-1986 ప్రకారం నేరమన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే జైలు శిక్షతో పాటు రూ.10 వేల వరకు జరిమానా విధించే అవకాశం ఉందన్నారు.

# చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు

**- మధిర పట్టణ సి.ఐ దోమల రమేష్**



**మధిర,సూర్య మేజర్ న్యూస్:** సంక్రాంతి పండుగ సందర్భ ంగా నిషేధిత చైనా మాంజా లను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని మధిర పట్టణ సి.ఐ దోమల రమేష్ వ్యాపారు లను హెచ్చరించారు .నైలాన్, సింథటిక్ దారాల తో తయారు చేసిన చైనా మాంజాలతో ప ర్యావరణానికి విపత్తుగా మాం డంతో పాటు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వివ రించారు. ఎవరికీ హానీ కలగని సాధారణ దారంతో గాలిపటాలను ఎగురవేసుకో వాలని ఆయన సూచించారు.చైనా మాంజా వల్ల పక్షులు, వాహనదారులు తీవ్రంగా గాయపడి ప్రాణాలు సైతం కోల్పోయిన ఘటనల ఉన్నాయన్నారు. కావునా ప్రతిఒక్కరూ జాగ్రత్తలు పాటిస్తూ ఉత్సవం విషాదం కాకుండా చూసుకోవాలన్నారు. ఎవరైనా చైనా మాంజా అమ్ముతున్నట్లు తెలిసినా వెంటనే డయల్ 100 చేసి సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

# విజయ ఇంజనీరింగ్ కళాశాలలో హ్యాకథన్ పోస్టర్ ఆవిష్కరణ

**-విద్యార్థుల్లో సృజనాత్మకత, సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించు కోవాలి..శ్రీ కవిత**



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

విద్యార్థుల్లో సృజనాత్మకత,సాంకేతిక నైపుణ్యాలను ఎప్పటికప్పుడు పెంపొందించాలనే లక్ష్యంతో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మైస్పార్క్ అకాడమీ సిఈఓ శ్రీ కవిత పారుపల్లి యెర్ర అన్నారు.మైస్పార్క్ అకాడమీ,నోవేషన్ లెర్నింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో జనవరి 9న తనికెళ్ళ సమీపంలోని విజయ ఇంజనీరింగ్ కళాశాల లో నిర్వహించే హ్యాకథన్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ లను బుధవారం కళాశాల వైస్ చైర్మన్ పారుపల్లి విజయలక్ష్మి,మేస్పార్క్ అకాడమీ సీఈఓ శ్రీ కవిత పారుపల్లి యెర్ర చేతుల మీదగా విద్యార్థుల మధ్య పోస్టర్లను ఆవిష్కరించారు.జనవరి 9, 2026న విజయ ఇంజినీరింగ్ కళాశాల నిర్వహించే ఈ హ్యాకథన్ కార్యక్రమానికి విజయవంతం కోరుతూ విద్యార్థులు,అధ్యాపకులతో సమావేశాన్ని నిర్వహించారు. హ్యాకథన్ కార్యక్రమం వల్ల విద్యార్థులు వివిధ రంగాలకు(డొమైన్స్) సంబంధించిన అప్లికేషన్లను అభివృద్ధి చేయడానికి అవకాశం కల్పించబడుతుందని,మైస్పార్క్ అకాడమీ సీఈఓ శ్రీకవిత పారుపల్లి యెర్ర తెలిపారు.ఇలాంటి హ్యాకథన్లు విద్యార్థుల్లో సమస్య పరిష్కార దృక్పథం, ఆవిష్కరణాత్మక ఆలోచనలను పెంపొందిస్తాయని ఆమె అన్నారు.అనంతరం విజయ ఇంజినీరింగ్ కాలేజ్ వైస్ చైర్పర్సన్ శ్రీమతి పారుపల్లి విజయలక్ష్మి మాట్లాడుతూ పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా




విద్యార్థులను తీర్చిదిద్దే ందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని,అంతే కాకుండా ఉన్నతమైన స్థాయికి చేరేందుకు ఉపయోగపడుతుందని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. చిన్నయ్య మాట్లాడుతూ హ్యాకథన్ ద్వారా విద్యార్థులు తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకునే అవకాశం లభిస్తుందని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అయేషా తరుణం, డీన్ డాక్టర్ డి. శ్రీనివాసరావు,ఏవో డాక్టర్ ఫరీద్ బాబా డాక్టర్ పి. హరి ప్రసాద్ మరియు వివిధ విభాగాల అధిపతులు, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆదివాసులకు అండగా ఉంటా...



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– ఆదివాసులకు విద్యతో పాటు మౌలిక వసతులు కల్పించి అన్ని రకాలుగా అండగా ఉంటానని కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్షులు, పెద్దిరెడ్డిగూడెం ఉప సర్పంచ్ వేముల నరేష్ అన్నారు. బుధవారం అయిన పంచాయతీ పరిధిలోని రజబెలి నగర్ ను సర్పంచ్ నాగభూషణంతో కలిసి సందర్శించి అక్కడున్న ప్రభుత్వ పాఠశాలను పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, మౌలిక సదుపాయాలు విద్యాభివృద్ధి కార్యచరణ పై ఎంఈఓ ఉండేటి ఆనంద్ కుమార్ తో చర్చించారు. అనంతరం గ్రామస్తులు గ్రామంలో మౌలిక వసతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్తుల సమస్యలు త్వరలో పరిష్కరిస్తామని, గ్రామ అభివృద్ధిలో భాగంగా శాంతినగర్ నుండి రోడ్డు వేయడానికి పనులు ప్రారంభించామని గుర్తు చేశారు. వారికి ఎటువంటి సమస్యలు ఉన్న పంచాయతీ పాలకవర్గానికి తెలియజేయాలని, గ్రామ ప్రజల కోసం 24 గంటలు అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారి ఆదివాసి గ్రామానికి రావడంతో గ్రామస్తులు సర్పంచ్, ఉప సర్పంచ్లను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మోతిలాల్, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి....

– జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్ ఎం రాజేందర్ .

– డ్రగ్స్ నియంత్రణ, ట్రాఫిక్ సేఫ్టీ, సెక్యూరిటీ పై అవగాహన..





అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– విద్యార్థులు మాదక ద్రవ్యాలకు (డ్రగ్స్) దూరంగా ఉంటూ ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన ఉండాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీనియర్ సివిల్ జడ్జి ఎం రాజేందర్ అన్నారు. మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షమ గురుకుల పాఠశాల కళాశాలను బుధవారం జిల్లా సీనియర్ సివిల్ జడ్జి సందర్శించారు. అనంతరం విద్యార్థులకు డ్రగ్స్ నియంత్రణ, ట్రాఫిక్ సేఫ్టీ, సెక్యూరిటీ, వివాహ వయసు పై కళాశాల ప్రిన్సిపల్ టి బాలరాజు అధ్యక్షతన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సెలవులకు ఇంటికి వెళ్లిన తర్వాత డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలను నడపరాదని, రోడ్లపై నడిచేటప్పుడు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, పరీక్షల సమయం కాబట్టి ఒత్తిడిని అధిగమించి మంచి ఉత్తీర్ణత సాధించాలన్నారు. జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ వినియోగించడం వలన వారి జీవితం నాశనం అవుతుందని, విద్యార్థులు డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, మాదకద్రవ్యాల గురించి ఎటువంటి సమాచారం తెలిసినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్సై ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ శంకర్, ఉపాధ్యాయులు బాలకృష్ణ, శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది, పాల్గొన్నారు.

## ఎన్.ఎస్.ఎస్. ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం




అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్) మండలపరిధిలోని పాములపల్లి గ్రామంలో బుధవారం తెలంగాణ గిరిజన సంక్షమ గురు కుల బాలుర డిగ్రీ కళా శాల ఎన్.ఎస్.ఎస్. (ఎన్ఎస్ఎస్) యూనిట్ ఆధ్వర్యంలో పాములపల్లి గ్రామంలో జరుగుతున్న శీతాకాల ప్రత్యేక శిబిరం నేడు 7వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా గ్రామంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ చిట్టిబాబు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ శిబిరంలో గ్రామస్తులకు ఉచి తంగా రక్తపోటు , మధుమేహం పరీక్షలు నిర్వహించి, అవసరమైన ఉచితంగా మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కళా శాల ప్రిన్సిపాల్ రవి బందారుపల్లి , గ్రామ సర్పంచ్. సరిత , వైద్య బృందం, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీతారామ డీస్ట్రిబ్యూటరీ భూ సేకరణ ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలి....

–అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

–సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటర్రీ_నాల్ భూసేకరణపై సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్







ఖమ్మం (సూర్య బ్యూరో): సీతారామ డీస్ట్రిబ్యూటర్రీ_నాల్ భూ సేకరణ ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం అదనపు కలెక్టర్ సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ_నాల్ పనులకు భూసేకరణపై, కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ సీతారామ ఎత్తిపోతల పథకం సంబంధించి రైతులకు సాగునీరు అందించేందుకు అవసరమైన డిస్ట్రిబ్యూటరీ కాల్వల నిర్మాణానికి సంబంధించి భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు.సీతారామ ప్యాకేజీ 2 సంబంధించి 12ఎల్–ఆర్ఎం1 మైనర్ కాల్వ ద్వారా కల్లూరు, పెనుబల్లి మండలాల్లో 12 వేల 454 ఎకరాల ఆయకట్టు సాగునీరు అందుతుందని, దీనికి సంబంధించి అవసరమైన భూముల సేకరణ కోసం పెనుబల్లి మండలంలో ఎస్.డి.ఆర్. ప్రక్రియ ఫిబ్రవరి 3, 2026 నాటికి పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. కల్లూరు మండలంలో ఎంజాయ్ మెంట్ సర్వే ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేసి పబ్లిక్ నోటిఫికేషన్ జారీ చేయాలని తెలిపారు. గ్రామాల వారీగా ఎంజాయ్ మెంట్ సర్వే పురోగతి వివరాలను ఆరా తీసిన అదనపు కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. సీతారామ ప్రాజెక్టు డీస్ట్రిబ్యూటరీ కాల్వలకు సంబంధించి పబ్లిక్ నోటిఫికేషన్ జారీ చేసి 45 రోజులు గడువు ముగిసిన తర్వాత భూముల సేకరణ ప్రక్రియలో భాగంగా గ్రామ సభ నిర్వహించి చట్టం ప్రకారం అవార్డు జారీ, తదుపరి చర్యలు చేపట్టేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో సర్వే ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు శ్రీనివాసులు, సర్వేయర్లు, సంబంధిత మండల తహసిల్దార్ లు, ఇరిగేషన్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

–మండల స్పెషల్ ఆఫీసర్ విజయభాస్కర్ రెడ్డి



బోనకల్, సూర్య (మేజర్ న్యూస్): విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని మండల స్పెషల్ ఆఫీసర్ విజయభాస్కర్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మండల పరిధిలోని రావినూతల జడ్పీ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని సంబంధిత రికార్డులు, వంటగది, స్టోర్ రూమ్, భోజన నిర్వహణ విధానంతో పాటు భోజనం నాణ్యతను సమగ్రంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారమే నాణ్యమైన భోజనం అందించాలని విద్యా శాఖ అధికారులకు సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రత విషయంలో అప్రమత్తంగా వుండాలన్నారు. అనంతరం విద్యార్థులతో వివిధ సబ్జెక్టుల లోని పఠన సామర్థ్యాన్ని క్షణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టపడి చదివి, క్రమశిక్షణతో ముందుకు సాగి భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించాలని మండల స్పెషల్ ఆఫీసర్ ఆకాంక్షించారు. ఆయన వెంట మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య వున్నారు.

## మా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరండి.. అడ్మిషన్స్ కోసం వినూత్న ఆలోచన






మధిర, సూర్య మేజర్ న్యూస్: నిష్ణాతులైన అధ్యాపకులచే బోధన, డిజిటల్ తరగతులు, ఆధునిక ప్రయోగశాలలు మా కళాశాలలో ఉన్నాయంటూ.. మా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరండంటూ మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ను పెంచేందుకు సిబ్బంది వినూత్న కార్యక్రమం చేపట్టారు. 2025–26 విద్యా సంవత్సరానికి అడ్మిషన్ క్యాంపైన్లో భాగంగా వాల్ పోస్టర్లను వాల్ స్టిక్కర్లను కరపత్రాలను విడుదల చేశారు. దీనిలో భాగంగా ముస్లిం మైనారిటీ గురుకులం జూనియర్ కళాశాలను, బనిగళ్ళ పాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల సందర్శించి ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం విద్యార్థులకు కరపత్రాలను అందజేస్తూ కళాశాలలో గల ప్రత్యేకతలను విద్యార్థులకు తెలియజేస్తూ అడ్మిట్ కావాలని సూచించారు. సాధారణంగా ప్రవేట్ విద్యా సంస్థలకు చెందిన సిబ్బంది ఇలా చేస్తుండటం చూస్తుంటాం. అయితే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ల కోసం సరికొత్తగా ప్రయత్నిస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిబ్బంది. ఈ కార్యక్రమంలో డా. ఎస్. ఇందిర, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.పి.సుజాత,. పి. లక్ష్మనారాయణ, డా. రామకృష్ణ, పి. మాధురి, ఎం.హారిక, ఎస్. జ్యోతి, కే.వెంకటేష్, షేక్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com

గురువారం 08 జనవరి 2026

# కేసీఆర్ పాలనలోనే గ్రామాలు, పట్టణాల అభివృద్ధి జరిగింది

**- స్థానిక ఎన్నికల్లో పోరాడి పార్టీ జెండా నిలబెట్టిన సర్పంచ్ లకు అభినందనలు**

**-బీఆర్ఎస్ పార్టీ పట్ల రోజు రోజుకు ప్రజల్లో ఆదరణ పెరుగుతుంది**

**-ఇబ్బందులు పెట్టిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదు,- మాజీ ఎంపీ నామ**

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**

ఖమ్మం జిల్లాలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డ్ మెంబర్లతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆత్మీయ సమావేశం ఖమ్మం పట్టణ అధ్యక్షులు పగడాల నాగరాజు అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ పాలనలోనే గ్రామాల అభివృద్ధి జరిగిందన్నారు. భారత దేశానికి స్వతంత్రం వచ్చిన తరువాత మహాత్మా గాంధీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యం సాకారం చేసే విధంగా పాలన చేసిన గొప్ప నాయకుడు కేసీఆర్ అన్నారు. కేసీఆర్ పాలనలో పల్లెలు, పట్టణాలు అభివృద్ధి చెందాయి అని ఈ సందర్భంగా గుర్తు చేసారు. ఖమ్మంలో కేటీఆర్ బైక్ ర్యాలీ కి అపూర్వ స్పందన వచ్చిందన్నారు. ఖమ్మం జిల్లాలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ముగ్గురు మంత్రులు ఎన్ని ఇబ్బందులు పెట్టిన మన నాయకులు, కార్యకర్తలు వీరుల్లా పోరాడి మన సర్పంచ్ అభ్యర్థులు ను గెలిపించారన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో కొన్ని చోట్ల బీఆర్ఎస్ మద్దతు దారులు గెలిస్తే మరల రీకౌంటింగ్ లు పెట్టి అధికార పార్టీ ఇబ్బందులుకు గురి చేసారని నామ అన్నారు. మంత్రి పదువులు శాశ్వతం కాదని, పుట్టిన నాటి నుండి మంత్రులుగా లేరు అలా అని చచ్చే వరకు ఎవరు మంత్రులు కూడా ఉండరన్నారు. జిల్లా లో ఉన్న మంత్రులు ఎన్ని రాజకీయాలు చేసి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులను ఇబ్బందులకు గురి చేసిన వారిపై పోరాడి పార్టీ జెండాను గులాబీ శ్రేణులు నిలబెట్టారని తెలిపారు. అధికార అండతో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను ఇబ్బందులు పెట్టిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. గత పదిహేడవ లోకసభ లో తాను ఎంపీగా, లోక్ సభ ఫ్లోర్ లీడర్ గా ఉన్నప్పుడు కేసీఆర్ ఆదేశాల మేరకు పార్లమెంట్ సమావేశాలను స్థశీబింపజేసి రాష్ట్రానికి సరిపడా యూరియా ను తీసుకువచ్చామని కేసీఆర్ పాలనలో ఏనాడు రైతన్నలు యూరియా కోసం ఇబ్బంది పడలేదన్నారు. కేసీఆర్ ముందు చూపుతో రైతులు ఎరువులు విషయం లో కానీ విద్యుత్ విషయం లో కానీ ధాన్యం కొనుగోలు



విషయం లో కానీ ఎక్కడ ఇబ్బందులు పడలేదని గుర్తు చేశారు. రాష్ట్రంలో మళ్లీ అభివృద్ధి, సంక్షమం పరుగులు పెట్టాలంటే కేసీఆర్ పాలన రావాలని ఆ దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో రాజ్య సభ సభ్యులు వద్దిరాజు రవి చంద్ర, మాజీ మంత్రులు పువ్వాడ అజయ్, వనమా వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, కందాల ఉపేందర్ రెడ్డ, రేగా కాంతారావు, మెచ్చా నాగేశ్వరరావు,హరిప్రియ, చంద్రావతి, జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు, మాజీ మార్కెట్ చైర్మన్ గుండాల కృష్ణ, మాజీ గ్రంధాలయ చైర్మన్ లు ఖమర్, ఉమా మహేశ్వరరావు, దిండిగల రాజేందర్, నాయకులు బొమ్మెర రామ్మూర్తి, ఉప్పల వెంకటరమణ, బిచ్చాల తిరుమలరావు, ఉద్యమకారులు, కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సమృద్ధిగా అందుబాటులో యూరియా నిల్వలు..

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**-అందుబాటులో 10,345 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్**

**-యూరియా స్టాక్ పై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

జిల్లాలో యాసంగి సాగు అవసరాలకు సమృద్ధిగా యూరియా అందుబాటులో ఉందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.రైతులకు సకాలంలో యూరియా పంపిణీ చేసేందుకు అన్ని మండలాల్లో సమగ్ర చర్యలు చేపట్టామని, ప్రస్తుతం ఖమ్మం జిల్లాలో 10 వేల 345 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని అన్నారు. ఇందులో 83 పిఏసిఎస్ కేంద్రాల్లో 1169.10 మెట్రిక్ టన్నులు, 100 ప్రయివేటు షాపుల్లో 525.70



మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉందన్నారు. ఇప్పటి వరకు రైతులకు 28 వేల 128 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసినట్లు కలెక్టర్ తెలిపారు. యూరియా పంపిణీ సంబంధిత అంశాలలో రైతులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, జిల్లా యంత్రాగం, జిల్లా వ్యవసాయ శాఖ యూరియా సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తోందని, ఎటువంటి సమస్యలు ఉన్నా, మీ మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి దృష్టికి తీసుకుని రావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# జనవరి 9న జాబ్ మేళా నిర్వహణ ....

**-జిల్లా ఉపాధి కల్పన అధికారి కొండపల్లి శ్రీరామ్**

**-అపోలో ఫార్మసీ, హైదరాబాద్ లో 100 ఉద్యోగ ఖాళీల భర్తీకి జాబ్ మేళా నిర్వహణ**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగం అపోలో ఫార్మసీ, హైదరాబాద్ లో ఉద్యోగాలు కల్పించుటకు ఈనెల 9న శుక్రవారం ఉదయం 10 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి కొండపల్లి శ్రీరామ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.హైదరాబాద్ లో పని చేసే విధంగా అపోలో ఫార్మసీలో ఫార్మాసిస్ట్ గా పని చేయుటకు 19-30 సంవత్సరాల వయస్సు గల డి ఫార్మసీ / బి ఫార్మసీ / ఎం ఫార్మసీ (పి.సి.ఐ.) అర్హత గల యువతీ, యువకులు అర్హులని, ఫార్మసిస్ట్ అసిస్టెంట్, అప్రెంటిస్షిప్ పోస్టులకు పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ అర్హత ఉండి మెడికల్ స్టార్ లో పనిచేసిన అనుభవం ఉన్న గల 19-30 సంవత్సరాల వయస్సు గల యువకులు అర్హులని, ఎంపికైన వారికి వేతనం 12 వేల నుండి 25 వేల వరకు ఉంటుందని అన్నారు.మొత్తం దాదాపు 100 ఉద్యోగ ఖాళీల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, తమ విద్యార్హతల సర్టిఫిట్ జిరాక్స్ కాపీలతో నిరుద్యోగ యువతీ, యువకులు జాబ్ మేళాకు హాజరు కావాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రముఖులతో కలిసి ఖమ్మం బీఆర్ఎస్ సభకు హాజరు

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**

కాంగ్రెస్ సర్కార్ ప్రజల విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయిందని, అసెంబ్లీ ఎన్నికలు ఇప్పుడు జరిగినా బీఆర్ఎస్ 100 సీట్లలో ఘన విజయం సాధించడం తథ్యమని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర స్పష్టం చేశారు.బీసీలకు 42% రిజర్వేషన్స్ కల్పనతో పాటు 56 హామీలిచ్చి,ప్రజలకు అలవికాని 432 వాగ్దానాలు చేసి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు.ఖమ్మం తెలంగాణ భవన్ లో బుధవారం జరిగిన సభలో ఉమ్మడి జిల్లాలోని గ్రామ పంచాయతీల్లో గెలిచిన సర్పంచులు,ఉప సర్పంచులు, వార్డ్ సభ్యుల సన్మానసభకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, జిల్లా నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్న మంత్రులు ప్రజల సంక్షమం, అభివృద్ధిని విస్మరించి కేవలం శంకుస్థాపనలకే పరిమితమయ్యారని విమర్శించారు.రాష్ట్రాన్ని సాధించిన బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు హయాంలో తెలంగాణ అన్ని విధాలా అభివృద్ధి చెందిందని ఎంపీ రవిచంద్ర చెప్పారు.సీతారామ,భక్త రామదాసు నీటి పారుదల ప్రాజెక్టులతో ఖమ్మం జిల్లా ఆకుపచ్చగా, సస్యశ్యామలంగా మారిందని వివరించారు.మున్నేరు ద్వారా ఈ ప్రభుత్వం గార్ల, బయ్యారం మండలాలకు నీళ్లించే కార్యాచరణ చేపట్టనట్టయితే బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక ప్రజల ఆకాంక్షను నెరవేర్చుతామని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.బీసీ బిడ్డనైన తనను ఊహించని విధంగా కేసీఆర్ పెద్దల సభ రాజ్యసభకు పంపారని,రెండవ సారి కూడా అవకాశమిచ్చారని వద్దిరాజు చెప్పారు.జిల్లా అభివృద్ధిని ఏ మాత్రం





పట్టించుకోని ముగ్గురు చిల్లరమల్లర రాజకీయాలకు ఒడగట్టి కార్పోరేటర్లను ప్రలోభాలకు గురి చేస్తున్నారని ఎంపీ రవిచంద్ర మండిపడ్డారు. కార్పోరేటర్లకు బీఆర్ఎస్ పునర్జన్మ ఇస్తే ఈ విధంగా పార్టీని వీడి వెళ్లడం క్షమించరానిద న్నారు. జిల్లాలోని పంచాయతీల్లో 40 శాతానికి పైగా బీఆర్ఎస్ గెల్చుకుని సత్తా చాటిందని,ఇక ముందు జరిగే అన్ని ఘన విజయం సాధిస్తామని,కాంగ్రెస్ భూస్థాపితం కాక తప్పదని ఎంపీ రవిచంద్ర ధీమాగా చెప్పారు.ఖమ్మం జిల్లాలో ప్పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామా రావుకు ప్రజలు ఘన స్వాగతం పలికారని, మీటింగ్ ప్రభంజనం మాదిరిగా స్వచ్ఛందంగా తరలి వచ్చారని ఎంపీ రవిచంద్ర చెప్పారు.బీఆర్ఎస్ పట్ల ప్రజలలో రోజురోజుకూ ఆదరణ పెరుగుతున్నదని చెప్పడానికి కేటీఆర్ జిల్లా పర్యటనయే ప్రబల నిదర్శనమని,అసెంబ్లీకి ఇప్పుడు ఎన్నికలు వచ్చినా కూడా కేసీఆర్ నాయకత్వాన 100 సీట్లలో ఘన విజయం సాధించడం తథ్యమని ఎంపీ వద్దిరాజు స్పష్టం చేశారు.

# అంగన్వాడి పిల్లలకు ఏక రూపదు స్తులు పంపిణీ

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్.**



ప్రైవేట్ నర్సరీ పాఠశాలలకు ధీటుగా అంగన్వాడీ కేంద్రాలను అభివృద్ధి చేసి ప్రీ-ప్రైమరీ విద్యను అందించేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని రుక్కీ తండా సర్పంచ్ జి రమాదేవి.ఉప సర్పంచ్ పి. సాంబయ్య అన్నారు. మండల పరిది లో రాయి గూడెంఅంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం 3 నుండి 6 సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లలకు తెలంగాణ ప్రభుత్వం అందించిన ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల మధ్య సందర్భంగాసమానత్వాన్ని తీసుకురావడం కోసమే ఏక రూప దుస్తులను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గోవింద్రాల సెక్టర్ సూపర్వైజర్ లలితమ్మ అంగన్వాడీ టీచర్లు.యు. కమలమ్మ. పి. సి రోమణి.జాన్సీ. అంగన్వాడి సిబ్బంది గర్భిణీలు బాలింతలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల్లో ఎస్సీ లకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలి

**-ఏళ్లుగా ఏజన్సీ ప్రాంత దళితులకు తీవ్ర అన్యాయం జరుగుతోంది**

**-15 శాతం రిజర్వేషన్ పై హైకోర్టు ను ఆశ్రయించిన శ్రీరామ్,నరసింహారావు**

**-హైకోర్టు పిటిషన్ పై ప్రభుత్వం స్పందించాలి**

**-రాష్ట్ర దళిత నాయకులు మోదుగు జోగారావు డిమాండ్**



**జూలూరుపాడు,సూర్య(మేజర్‌న్యూస్) -**

మండల కేంద్రంలోని ఏవిఆర్ ఫంక్షన్ హాల్లో ఏజన్సీ దళితుల ఐక్యవేదిక హక్కుల సమితి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి దళిత రాష్ట్ర నాయకులు, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నాయకులు వేల్పుల నరసింహారావు అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏజన్సీ దళితుల రిజర్వేషన్ పెంపు పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మోదుగు జోగారావు మాట్లాడుతూ ఏజన్సీ ప్రాంతంలో 1937 లోనే బ్రిటిష్ ప్రభుత్వం దళితులను కొండ గిరిజనులుగా గుర్తించి 5 శాతం రిజర్వేషన్ అమలు చేసిందని గుర్తు చేసారు.భారత దేశానికి స్వాతంత్ర్యం అనంతరం డా:బిఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ద్వారా కల్పించిన 15 శాతం రిజర్వేషన్ ఏజన్సీ ప్రాంతంలో అమలు జరగపోవడం శోచనీయమన్నారు. గిరిజన ప్రాంతంలోని దళితులకు విద్య, ఉద్యోగ,రాజకీయ రంగాలలో అవకాశాలు రాక తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని పేర్కొన్నారు.దేశంలో కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు భారత రాజ్యాంగ సూచనలకు అనుగుణంగా రిజర్వేషన్ అమలు జరుగుతుందనీ, ఏజన్సీ ప్రాంతంలో 15 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని మంత్రులకు, అధికారులకు పలుమార్లు వినతి పత్రాలు ఇచ్చిన అమలుకు నోచుకోలేదని అసహనం వ్యక్తం చేసారు. రహదారులపై ధర్నాలు, రాస్తారోకులు, ఎంఆర్ఓ, ఆర్డిఓ, కలెక్టరేట్ కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహించి వినతి పత్రాలు అందచేసిన ప్రభుత్వాలు 15 శాతం రిజర్వేషన్ అమలు చేయడం లేదని తెలిపారు.గిరిజన ప్రాంత దళితులకి జరుగుతున్న తీవ్రమైన అన్యాయం పై గడ్డం శ్రీరామ్,వేల్పుల నరసింహారావు సహకారంతో హైకోర్టు ను ఆశ్రహించారని పేర్కొన్నారు. హైకోర్టు ఈ నెల 27 లోపు ఏజన్సీ ప్రాంతంలో 15 శాతం రిజర్వేషన్ అమలుకై వివరణ ఇవ్వాలని ప్రభుత్వానికి నోటీసులు జారిచేసిందని వెల్లడించారు.ప్రభుత్వం వెంటనే స్పందించి హైకోర్టు కు వివరణ ఇచ్చి ఏజన్సీ ప్రాంతంలో దళితులకు 15 శాతం రిజర్వేషన్ అమలుకు కృషి చేయాలని జోగారావు కోరారు. స్థానిక సంస్థల ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలో 15 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.ఈ సమావేశంలో దళిత సంఘాల నాయకులు ఇల్లంగి సుందర్ రావు,నాయి బ్రహ్మణ నాయకులు వల్లోజీ రమేష్,బిసి సంఘం నాయకులు ముదిగొండ వెంటప్పయ్య, దళిత సంఘాల నాయకులు ఉబ్బపల్లి సంజీవరావు, పూర్ణకంటి కృష్ణయ్య, కారుమంచి సాయిబ్ తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా ఎండీ యాకూబ్ పాషా ఎన్నిక









**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-**

తెలంగాణ రాష్ట్ర మైనారిటీ అసోసియేషన్ ను హైదరాబాద్ మెహదీపట్నంలో జరిగిన సమావేశంలో నూతన అధ్యక్షుడిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచకు చెందిన ఎండీ. యాకూబ్ పాషాను, హైదరాబాద్‌కు చెందిన న్యాయవాది సయ్యద్ యూసుఫ్ ఫైసల్‌ను ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా బుధవారం ఎన్నుకున్నారు.అనంతరం జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు ఎండీ యాకూబ్ పాషా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మైనారిటీలు ఎదుర్కొంటున్న ప్రధానమైన విద్య,ఉపాధి,సంక్షమానికి సంబంధించిన సమస్యలు ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోకుండా పెండింగ్‌లో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీస్కుళ్లి పరిష్కారానికి కృషి చేయడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. మైనారిటీలకు సంబంధి ంచిన విధానాలు కాగితాలకే పరిమి తం కాకుండా క్షత్ర స్థాయిలో అమల వ్వాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు.అలాగే మైనారిటీలకు విద్య,ఉపాధి రంగాల్లో అవగాహన కల్పించడంతో పాటు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ సంక్షమ పథకాలు జిల్లా, మండల, గ్రామ స్థాయిల్లో అర్హులకు అందేలా ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. అవసరమైతే ప్రజాస్వామ్యబద్ధమైన పోరాటాలకు కూడా వెనకాడబోమని, మైనారిటీల హక్కుల పరిరక్షణ కోసం సంఘం ఎప్పుడూ ముందుండి పనిచేస్తుందని యాకూబ్ పాషా పేర్కొన్నారు. ప్రధాన కార్యదర్శిగా సయ్యద్ యూసుఫ్ ఫైసల్ మాట్లాడారు .ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు సయ్యద్ అర్షద్, స్వరాజ్, శైలేందర్ సింగ్, నసీర్ ఖాన్, సిద్ధిఖీ తహసీన్ ఫాతిమా, నిసార్ ఖాన్ పాల్గొన్నారు.

# 77 వ గణతంత్ర దినోత్సవ సెంట్రల్ ఫంక్షన్ వేడుకల నిర్వహణ

**-వివిధ పాఠశాలల పిటి లతో పర్సనల్ డిపార్ట్మెంట్‌తో సమీక్ష**



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-**

సింగరేణి కార్పొరేట్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రకాశం స్టేడియం నందు ఈనెల 26 న నిర్వహించే 77 వ గణతంత్ర దినోత్సవ సెంట్రల్ ఫంక్షన్ వేడుకల లో ప్రదర్శించే సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. బుధవారం కొత్తగూడెం నందు గల వివిధ పాఠశాలల, కళాశాలల నుండి వచ్చిన పిటి లతో డిఎం(పర్సనల్) లు బి.శివకేశవ రావు, ముకుంద సత్యనారాయణ, పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు సింగరేణి ప్రధాన కార్యాలయములో సమీక్షంచారు.ఈ సందర్భంగా వారు పాఠశాలల, కళాశాలల నుండి వచ్చిన పిటిలతో 77 వ గణతంత్ర దినోత్సవ సెంట్రల్ వేడుకల లో ప్రదర్శించే సాంస్కృతిక కార్యక్రమాల గురించి ఎవరెవరు ఏమేమి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శిస్తారో, ఎంత మంది విద్యార్థులు పాల్గొంటారో వివరంగా అడిగి తెలుసుకున్నారు.ఈ వేడుకలలో మన సంప్రదాయాలు ఉట్టి పడే లా ప్రదర్శించి కార్యక్రమాన్ని విజయవంతం చేయటంలో సహాయ పడాలన్నారు.ఈ కార్యక్రమములో బి.శివకేశవ రావు, ముకుంద సత్యనారాయణ, డివై.పిఎం కే.శివకుమార్, సీనియర్ పిఓ ఎం.శ్రీనివాస్ కమ్యూనికేషన్ ఆఫీసర్ ఎన్.సుజ్ఞాన్, వెల్ఫేర్ పిఏ వర ప్రసాద్, బిఎస్‌జి కొ ఆర్డినేటర్ పి.సాయి నిరంజన్, సీనియర్ రోవర్ స్కౌట్ లీడర్లు వి.వెంకట స్వామి, ఎల్.గోపాల కృష్ణయ్య మరియు పాఠశాలల, కళాశాలల నుండి వచ్చిన పిటి లు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ షార్ట్ ఫుట్ పోటీల బంగారు పథకం సాధించిన .ఎల్. ఆర్ విద్యార్థి

**-అభినందించిన కళాశాల చైర్ పర్సన్ .నాగారుణి**



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)-**

అంతరాతీయ స్థాయిలో నేపాల్ లో డిశంబర్ 30 నుండి జనవరి 3 వరకు నిర్వహించిన ఇంటర్ నేషనల్ యూత్ స్పోర్ట్స్ అండ్ ఎడ్యుకేషన్ ఫెడరేషన్ లో షార్టఫుట్ లో బంగారు పతకం సాధించిన .ఎల్.ఆర్ విద్యార్థి బత్తుల సుమంత్ ని కళాశాల చైర్ పర్సన్ .నాగారుణి బుధవారం అభినందిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భవిష్యత్ లో పాల్గొనబోయే పోటీల్లో విజయం సాధించి, దేశ గౌరవాన్ని పెంపొందించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. దీనికి సహకరించిన అధ్యాపక బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రినిపాద్ అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మంత్రి కలిసిన సర్పంచ్ చంద్రశేఖర్



**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**

తెలంగాణ రాష్ట్ర మంత్రి మంత్రి వాకాటి శ్రీహరి, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ను బుధవారం రామంజిగూడెం సర్పంచ్ మోకాళ్ళ చంద్రశేఖర్ మర్యాదపూర్వకంగా కలిసి గ్రామ సమస్యలను వారికి వివరించారు.

# సైబర్ నేరాలపై అవగాహన సదస్సు



**అశ్వరావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-**

“ఫ్రాడ్ కా ఫుల్ స్టాప క్యాంపెయిన్‌లో భాగంగా సైబర్ జాగృక్త దివస్ సందర్భంగా అశ్వరావుపేటలోని మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే గర్ల్స్ హై స్కూల్‌లో బుధవారం సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినులకు సైబర్ నేరాల పెరుగుతున్న ప్రభావం, ఆన్‌లైన్‌లో రక్షణ చర్యలు, జాగ్రత్తలు గురించి వివరించారు. ముఖ్యంగా డేటింగ్ యాప్‌లలో మోసాలు, సైబర్ బుల్లీయింగ్, సైబర్ స్టాకింగ్, మ్యాట్రిమోనియల్ ఫ్రాడ్స్, అలాగే పిల్లలకు సంబంధించిన సైబర్ నేరాలు వంటి విషయాలపై ఉదాహరణలతో అవగాహన కల్పించారు. ప్రసంగించిన అధికారులు సైబర్ స్థాయిలో యువతను లక్ష్యంగా చేసుకుని జరిగే మోసపూరిత చర్యల నుంచి జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఏదైనా అనుమానాస్పద సందేశాలు లేదా ఫేక్ ప్రొఫైల్స్ కనిపించిన వెంటనే సైబర్ హెల్ప్‌లైన్ 1930 లేదా సైబర్ క్రైమ్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు.స్కూల్ ప్రిన్సిపాల్ కార్యక్రమాన్ని నిర్వహించిన అడిషనల్ ఎస్ఐ అఖిల, సిబ్బంది కి ధన్యవాదాలు తెలిపారు.

# ఐఎన్టియుసి యూనియన్‌లో భారీ చేరికలు

**-కార్మిక వర్గం నమ్మకాన్ని మరింత బలోపేతం చేస్తా**

**-కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి నేత ఎండి రజాక్**



**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)-**
ప్రభుత్వరంగ సంస్థ అయిన సింగరేణి కొత్తగూడెం ఏరియాలో కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న ఐఎన్‌టీయూసిలో పీవీకే 5 బొగ్గు గని కార్మికులు వివిధ కార్మిక సంఘాల నుంచి పెద్ద ఎత్తున చేరారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమానికి యూనియన్ ఫిట్ సెక్రటరీ చిలుక రాజయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి ఉపాధ్యక్షులు ఎండి రజాక్ యూనియన్ లో చేరిన కార్మిక వర్గానికి కండవాలు కప్పి సాదర స్వాగతం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐఎన్‌టీయూసి యూనియన్ లో జాయిన్ అయిన పీవీకే 5 గని కార్మికులును అభినందించారు. పీవీకే 5గని లో ఐఎన్‌టీయూసి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ ఆధ్వర్యంలోపీవీకే 5గని కార్మికులు ఐఎన్‌టీయూసి యూనియన్‌లో చేరడం హర్ష నియమన్నారు. ఐఎన్‌టీయూసి యూనియన్ మీద నమ్మకం తో జాయిన్ అయిన కార్మికులకు యూనియన్ అండగా ఉంటుందన్నారు.యూనియన్‌లో శివ, నవీన్, యుగేందర్,బాలాజీ, కిషన్, సురేందర్ రెడ్డి, తదితరులు చేరారు.ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ బూటుక రాజేశ్వర్ రావు, మైన్స్ కమిటీ మెంబెర్ వి. సీతారాం,వై శంకర్ అసిస్టెంట్ పిట్ సెక్రటరీ వల్లాల సాంబమూర్తి, సేఫ్టీ కమిటీ మెంబెట్ కొమ్ము సాంబయ్య,రామ్మోహన్ రావు, హుస్సేన్, అఖిల్, ఎన్. శంకర్, చిరంజీవి, హానియా, సంతానం తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడింది సిపిఐ ఎర్రజెండా

-సిపిఐ వందేళ్ల ప్రచార జాతాలో పాల్గొన్న జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా

-కేంద్రంలో బిజెపి నియంత్రత్వ పోకడతో దేశ ప్రజలకు నష్టం,-కేంద్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవడంలో విఫలం

-స్వామి నాథన్ సిఫారస్సు మేరకు పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి

-దేశ సంపద కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి వెళ్ళింది,-ప్రజల సమస్యలపై పోరాట కార్యాచరణ రూపొందించుకుందాం

-18న ఖమ్మంలో సిపిఐ వందేళ్ల ముగింపు సభను జయప్రదం చేయండి, -బిజెపి అవలంబిస్తున్న విధానాలను ఎండగట్టిన సాబీర్ పాషా





**జూలూరుపాడు, సూర్య(మేజర్‌న్యూస్)-**
సిపిఐ పార్టీ వందేళ్ల ముగింపు ప్రచార జాత బుధవారం జూలూరుపాడు మండల కేంద్రానికి చేరుకుంది. సిపిఐ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రచార జాతాకు స్వాగతం పలికి ర్యాలీ నిర్వహించారు.సిపిఐ ప్రచార జాతాలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ కార్యదర్శి సాబీర్ పాషా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ సిపిఐ పార్టీ నెలకొల్పిన నాటి నుండి అనేక ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలు జరిపిందన్నారు.కార్మిక కర్షక,రైతు,రైతు కూలీ,మహిళా పలు సంఘాలను ఏర్పాటు చేసి నిరంతరం ప్రజలకు అండగా నిలిచిందని పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వ అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో దేశ ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు.దేశ సంపద కార్పొరేట్ శక్తుల చేతిలోకి వెళుతుందని,దేశ ప్రధాని దేశ సంపదను అంబానీ ఆదానీలకు దోచిపెడుతున్నారని ఆరోపించారు.కార్పొరేట్ వ్యవస్థకు వ్యతిరేకంగా సిపిఐ అనేక పోరాటాలు చేసిందన్నారు.కేంద్రం రైతులను నిర్బంధాల్లోకి నెట్టి వారికి నష్టం కలిగేలా చట్టాలను చెయ్యాలని చూస్తోందన్నారు.ఉమ్మడి జిల్లాలో పేద ప్రజలకు పోడు భూమల పట్టాలు ఇప్పించిన ఘనత సిపిఐ పార్టీ దని పేర్కొన్నారు.దేశ స్వతంత్ర ఉద్యమంలో అన్ని వర్గాల ప్రజలకు సమీకరించి పోరాటాలలో అగ్ర భాగాన నిలిచారని కార్మిక విద్యార్థి రైతు మహిళ యువజన సంఘాలు నిర్మించి దేశ సమైక్యత కోసం పోరాటలు నిర్వహించారని తెలిపారు.నాటి సుజాత నగర్ నియోజకవర్గంలొ స్వర్గీయ రజబ్ అలీని వరుసగా 5సార్లు గెలిపించుకున్న ఘనత సిపిఐ పార్టీ శ్రేణులదని తెలిపారు.వైరా నియోజకవర్గం ఏర్పడిన సమయంలో సిపిఐ పార్టీని అసెంబ్లీకి పంపామని అన్నారు.సిపిఐ పార్టీకి అనేక వర్గాల ప్రజల ఆదరణను పొందుతోందని ఆయన పేర్కొన్నారు.ఖమ్మం జిల్లా కేంద్రంలో ఈ నెల 18న జరిగే సిపిఐ వందేళ్ల ముగింపు వేడుకలు జరుగుతున్నాయని, ఈ ముగింపు సభలో ప్రజా సమస్యలపై పోరాడే కార్యాచరణలను రూపొందించుకోవడం జరుగుతుందని సాబీర్ పాషా తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి సిపిఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో వందేళ్ల బహిరంగ సభకు హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వర్లు,సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సారెడ్డి పుల్లారెడ్డి,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య, జూలూరుపాడు సిపిఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు,సహాయ కార్యదర్శి షేక్ నాగుల్ మీరా,ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ చాంద్ పాషా,యాసా రోషయ్య, లక్ష్మ కుమారి, వేల్పుల మల్లికార్జున్, అజిత్, పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరం ప్రారంభం




**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-**
పాల్వంచ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగానికి చెందిన 50 మంది వాలంటీర్లతో బుధవారం శీతాకాల ప్రత్యేక శిబిరంలో భాగంగా బసవతారక కాలనీలో వివిధ సేవా కార్యక్రమాలను ప్రిన్సిపాల్ పసుపులేటి శంకర్ అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కట్టా రవీంద్రబాబు ప్రత్యేక శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రారంభోపన్యాసం చేస్తూ ఎన్ఎస్ఎస్ ప్రాధాన్యతను వివరించి సేవతో విద్యార్థులకు లభించే ఆనందం తద్వారా నాయకత్వ లక్షణాలు అలవాడతాయని కూలం కుశంగా వివరించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఇంటర్ విద్యాధికారి హెచ్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు సమాజ అభివృద్ధికి తోడ్పడాలని ఉన్నత చదువులు చదివినా సామాజిక అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథిగా గ్రామ సర్పంచ్ జర్పుల కాశమ్మ,ఉపసర్పంచ్, పంచాయతీ సెక్రెటరీ రాంబాబు, కళాశాల సీనియర్ అధ్యాపకులు నాగేశ్వరరావు,గోపాలకృష్ణ , కళాశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పెట్టిందే మెను తినండి..

**-బొమ్మనపల్లి ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన నిర్వాహకుల తీరు,-విద్యార్థుల నిరసన**

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలోని బొమ్మనపల్లి స్కూల్‌లో మధ్యాహ్న భోజనం మోనూ ప్రకారం పెట్టడం లేదని, రోజు పప్పుచారునే పెడుతున్నారని విద్యార్థులు వాపోతున్నారు. వంట నిర్వాహకురాలు రోజూ అన్నం, నీళ్లచారే వడ్డిస్తుండడంతో భోజనం చేయలేకపోతున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశా రు. భోజనం సరిపడా పెట్టట్లేదని ఆరోపించారు. ప్రతిరోజు నీళ్ల చారు, నెలకు ఒక్కసారే కోడిగుడ్డు పెడుతుందన్నారు. గంటే చారు, పిరికేడు అన్నంతో సరిపెట్టు కోవాలని వంట నిర్వాహకురాలు ఆదేశిస్తుందని తెలిపారు. విషయాన్ని ఉపాధ్యాయులకు ఫిర్యాదు చేస్తే బెదిరింపులకు పాల్పడుతుందన్నారు. బియ్యం మిగిల్చుకుంటూ ఇద్దరు చేయాల్సిన వంట ఒక్కరే చేస్తుందని విద్యార్థులు పేర్కొన్నారు. ఈ విషయమై హెచ్ఎం మంగీలాల్‌ను వివరణ కోరగా ప్రతి రోజు పప్పునే పెడుతున్న మాట వాస్తవమే అన్నారు. వంట నిర్వాహకురాలు వాస్తవంగా కొడిగుడ్లు పెట్టడం లేదన్నారు. నాణ్యతతో పెట్టమని హెచ్చరిస్తునే ఉన్నామని, అయినా వీనడం లేదని హెచ్ఎం తెలిపారు.

# మధ్యాహ్న భోజనంలో అవకతవకలు



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**
టేకులపల్లి మండలంలోని బొమ్మనపల్లి మధ్యాహ్న భోజనం మోనూ ప్రకారం పెట్టడం లేదని రోజు పప్పుచారునే పెడుతున్నారని విద్యార్థులు వాపోతున్నారు. బొమ్మనపల్లి వంట నిర్వాహకురాలు భోజనం రోజూ అన్నం, నిళ్లచారు వడ్డిస్తున్నారని భోజనం చేయలేకపోతున్నామని ఆవేధన వ్యక్తం చేశారు. అన్నం కొంచెం కొంచెం పెడుతుందని, సరిపడా భోజనం పెట్టట్లేదని ఆరోపించారు. ప్రతిరోజు పప్పుచారు. నెలకు ఒక్క సరే కోడిగుడ్డు పెడుతుంది. బెండకాయ పులుసు నీళ్ళలా ఉందని, గంటే చారు. పిరికేడు అన్నంతో సరిపెట్టుకోవాలని వంట నిర్వహకురాలు చెబుతుందని, ఉపాధ్యయులకు ఫిర్యాదు చేస్తే బెదిరింపులకు పాల్పడుతుందని విద్యార్థులు అన్నారు. వంట నిర్వహకురాలు బియ్యం మిగిలించుకుంటుందని, ఇద్దరు చేయాల్సిన వంట ఒక్కరే చేస్తుందని విద్యార్థులు వాపోయారు. హెచ్ఎం మంగిలాల్ వివరాణ కోరగా.... ప్రతి రోజు పప్పునే పెడుతున్న మాట వాస్తవమే...వంట నిర్వకురాలు వాస్తవంగా కొడిగుడ్లు పెట్టడంలేదు. నాణ్యతతో పెట్టమని హెచ్చరిస్తునే ఉన్నానని, చెప్పినా వీనడం లేదని హెచ్ఎం తెలిపారు.

# గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం...



**అన్నపురెడ్డిపల్లి, సూర్య(మేజర్‌న్యూస్)-**
రాష్ట్రంలోని వివిధ శాఖల గురుకుల పాఠశాలలో 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం పలుకుతున్నట్లు సాంఘిక సంక్షమ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ టి బాలరాజు తెలిపారు. మండల కేంద్రం లోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షమ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2026 -27 విద్యా సంవత్సరానికి గాను 5 నుండి 9వ తరగతి వరకు ప్రవేశాల కొరకు టిజీసెట్ ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు తీసుకోబడుతున్నాయని, ప్రస్తుతం చదువుతున్న స్టడీ సర్టిఫైట్, కుల, ఆదాయ, జన్మదిన, ఆధార్ ధ్రువీకరణ పత్రాలు, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో ఈనెల 21 తేదీ వరకు ఆన్లైన్ దరఖాస్తులు చేసుకోవచ్చున్నారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఫిబ్రవరి 22వ తేదీన ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ అవకాశాన్ని అర్హత కలిగిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పెద్దాయన బాగున్నారా..

### – రాఘవ ఎలా ఉన్నారు..

### – తండ్రి కొడుకులను పలకరించిన కేటీఆర్



కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)– పెద్దాయన ఎలా ఉన్నారు.. ఆరోగ్యం బాగుంటుందా.. అంటూ మాజీమంత్రి వనమా వెంకటేశ్వర రావును బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఆప్యాయంగా పలకరించారు. బుధవారం కేటీఆర్ ఖమ్మం పర్యటనలో పాల్గొన్న సందర్భంగా రాఘవ ఎలా ఉన్నావు అంటూ పలకరించడంతో అక్కడున్న కొత్తగూడెం నాయకులు కార్యకర్తలు ఒక్కసారిగా కేటీఆర్ జిందాబాద్, బిఆర్ఎస్ జిందాబాద్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. టిఆర్ఎస్ పార్టీ తరపున గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన గ్రామ సర్పంచులు, ఉపసర్పంచులను సత్కరించే కార్యక్రమంలో భాగంగా బుధవారం కేటీఆర్ ఖమ్మం చేరుకున్నారు. అలాగే పార్టీ నాయకులు కార్యకర్తలు సమావేశంలో పాల్గొన్న కేటీఆర్ పలు సూచనలు చేశారు. కేటీఆర్ మాజీ మంత్రి వనమా పేరు చెత్తగానే కార్యకర్తలు నాయకుల్లో ఎక్కడలేని ఆనందోత్సవాలు నెలకొన్నాయి. రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సమక్షంలోనే వనమాను కుశల ప్రశ్నలతో ముచ్చటించారు.

# రైతు మేళాలో జిల్లా రైతులు పెద్ద ఎత్తున పాల్గొనాలి

### –జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్.




కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్‌న్యూస్)– భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతుల అభివృద్ధి లక్ష్యంగా ఆధునిక వ్యవసాయ పద్ధతులు, యాజమాన్య నైపుణ్యాలు, సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించేందుకు వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో "రైతు మేళా" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ రైతు మేళా ఈనెల 9 తేదీన ఉదయం 9.00 గంటలకు అశ్వారావుపేటలోని వ్యవసాయ కళాశాలలో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులకు ఉపయోగపడే ఆధునిక వ్యవసాయ యంత్రాలు, వివిధ పంటల్లో మెరుగైన సాగు పద్ధతులు, సహజ వ్యవసాయం, శాస్త్రీయ పద్ధతులతో ముళ్ళిమడి సాగు వంటి అంశాలపై నిపుణులచే అవగాహన కల్పించబడుతుందని తెలిపారు.రైతులు మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక సాంకేతికతను స్వీకరించి, ఖర్చులు తగ్గించి అధిక దిగుబడులు సాధించే దిశగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అన్నారు.ఈ రైతు మేళా ద్వారా రైతులకు అవసరమైన సమగ్ర సమాచారం ఒకే వేదికపై అందుబాటులోకి వస్తుందని చెప్పారు.కావున జిల్లా రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రైతు మేళాలో రైతులు, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులుపెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు.

# టీషర్టులను పంపిణీ చేసిన కూరం నాగేశ్వరరావు

### -సర్పంచ్ మోకాళ్ళ గురుమూర్తి చేతులమీదుగా అందజేత



దమ్మపేట,సూర్య(మేజర్ న్యూస్)– ఫ్రెండ్స్ యూత్ అంకంపాలెం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణలో భాగంగా,టోర్నమెంట్ నిర్వహణ కమిటీ సభ్యులకు, క్రీడాకారులకు అంకంపాలెం శ్రీరామ్ స్టూడియో అధినేత, కాంగ్రెస్ పార్టీ నాలుగవ వార్డు మెంబర్ కూరం నాగేశ్వరరావు తల్లిదండ్రులు కూరం గంగులు ,మంగమ్మల జ్ఞాపకార్థం సుమారు 50 టీషర్టులను అంకంపాలెం సర్పంచ్ మోకాళ్ళ గురుమూర్తి చేతులమీదుగా అందచేయడం జరిగింది. కూరం నాగేశ్వరరావు మాట్లాడుతూ తన వంతుగా క్రీడలను ప్రోత్సహిస్తూ గ్రామ యువకులకు తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా టీ షర్టులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మోకాళ్ళ గురుమూర్తి మాట్లాడుతూ యువకులు క్రీడల్లో మంచిగా రాణించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాక రమేష్, గ్రామ శాఖ అధ్యక్షులు వాడే వెంకట్రావు, యువ నాయకులు పైడి సాయికుమార్, సోయం ముత్యాలరావు,కమిటీ సభ్యులు వినోద్, బాలు,చరణ్,నర్సి,నవీన్, భరత్,శ్రావణ్, వెంకట్, విత్తేజ్, శ్రీను, మధు, లక్ష్మణ్, వెంకీ, వేణు, బన్నీ, సాయి, జయంత్, దిలీప్, సందీప్, రాము, రేవంత్, సురేష్, సురేంద్ర, తరుణ్, రాజు, ఆదిత్య కమిటీ సభ్యులు, గ్రామస్తులు,గ్రామ పెద్దలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన కార్యాచరణ చేపట్టాలి

### – జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్





కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్‌న్యూస్)– జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్టమైన కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఐడిఓసి లోని కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జూమ్ మీటింగ్ ద్వారా జిల్లా స్థాయి రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు.రహదారుల భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు లఘు చిత్రాలను రూపొందించి సినిమా థియేటర్లలో ప్రదర్శించాలన్నారు. అలాగే ప్రతి సంవత్సరం జనవరి నెలలో నిర్వహించే జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల సందర్భంగా రోడ్డు భద్రతకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాలపై జిల్లా వ్యాప్తంగా విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా పాఠశాలలు, కళాశాలలు, గ్రామాలు, పట్టణాల్లో రోడ్డు భద్రత అవగాహన ర్యాలీలు, శిక్షణా కార్యక్రమాలు, వాహనదారులకు అవగాహన శిబిరాలు నిర్వహించాలని తెలిపారు. హెల్మెట్, సీటబెల్ట్ వినియోగం, వేగ నియంత్రణ, మద్యం సేవించి వాహనాలు నడపకూడదనే అంశాలపై ప్రత్యేక ప్రచారం చేపట్టాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా రహదారులపై ఉన్న గుంతలను వెంటనే గుర్తించి పూడ్చేందుకు తగిన చర్యలు చేపట్టాలని తెలిపారు.రహదారులపై గుంతలను పూడ్చే బాధ్యత సంబంధిత ప్రతి శాఖకూ ఉందని అన్నారు. తరచుగా ప్రమాదాలు జరుగుతున్న బ్లాక్ స్పాట్లను గుర్తించి వాటి నివారణకు అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని, ఇందుకు అనుగుణంగా బ్లాక్ స్పాట్ల మ్యాప్‌ను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.కొత్తగూడెం పట్టణంలో రైల్వే స్టేషన్ పరిసరాలు లక్ష్మీదేవిపల్లి మోర్ సూపర్ మార్కెట్ వద్ద ట్రాఫిక్ సిగ్నల్ లైట్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. అలాగే కొత్తగూడెం పట్టణంలోని ఫుట్‌పాత్‌ల వెంట ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్న చిరు వ్యాపారులను అనువైన ఇతర ప్రాంతాలకు తరలించేందుకు తగిన స్థలాన్ని గుర్తించాలని అన్నారు. భద్రాచలం అంబేద్కర్ సెంటర్‌లోని ట్రాఫిక్ సిగ్నల్ లైట్లను మరమ్మత్తులు చేసి సక్రమంగా పనిచేసేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు .రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు పోలీస్, ఆర్ అండ్ బీ, వైద్య శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుని చట్ట ప్రకారం జైలు శిక్షలు విధించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో అవసరమైన భద్రతా చర్యలు అమలు చేయాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించేలా పోలీస్ శాఖ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని ఆదేశించారు.

# ఎస్‌సి కాలనీ స్మశానవాటికకు దారి నిర్మించండి

### –అశ్వాపురం తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేసిన సర్పంచ్ సదరన్ లాల్.



అశ్వాపురం, సూర్య (మేజర్‌న్యూస్)– అశ్వాపురం మండల కేంద్రంలో ఎస్సీ కాలనీ స్మశాన వాటికకి రహదారి ఏర్పాటు చేయాలని సర్పంచ్ బానోత్ సదర్ లాల్ బుధవారం తహసీల్దార్ కు మెమోరండం అందించారు. అశ్వాపురం గ్రామపంచాయతీ లో గల చింతల చెరువు కు దగ్గర లోని స్మశాన వాటికకు దారి లేక గత కొన్ని సంవత్సరాలుగా ఇబ్బంది పడుతున్నారని ఆయన తెలియజేశారు.

ఎస్.సి కాలనీలో ఎవరైనా చనిపోతే ఇండ్ల మధ్యలో నుంచి పెళ్లిళ్ళు,ఫంక్షన్లు పండగల సమయంలో కూడా ఇండ్ల మధ్య నుంచి మృతదేహాలను తీసుకుని వెళ్లాల్సిన పరిస్థితి వస్తున్నది, కావున ఊరి బయటి నుండి స్మశానవాటికకు మృతదేహాలను తీసుకుని వెళ్ళుటకు గతం లో ఉన్న కలిబాట సుమారు 120 మీటర్లును గ్రామపంచాయతీ వారికి కేటాయించాలని కోరారు. పంచాయతీ కి కేటాయిస్తే అట్టి రోడ్డు ను అభివృద్ధి చేస్తామని వినతి పత్రం సమర్పించగా ఇట్టి విషయాన్ని తహసిల్దార్ మణిధర్ త్వరగా పరిష్కరిస్తారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తుళ్లూరు ప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం నగరంలో మాజీ ఎంపీ నామ పర్యటన

**-కూరాకుల , దిరిశాల, గొల్లపూడి కుటుంబాలకు మాజీ ఎంపీ నామ పరామర్శ**



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**
బీఆర్ఎస్ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు బుధవారం ఖమ్మం నగరం లో పర్యటించారు. అందులో భాగంగా పలువురి ఇళ్లకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించారు. ముందుగా నగరంలోని శ్రీనగర్ కాలనీ నందు దిరిశాల వెంకటేశ్వరరావు (డివి) మాతృమూర్తి మంగమ్మ ఇటీవల మరణించగా వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు అనంతరం మాజీ డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం సోదరుడు కురాకుల పుల్లయ్య ఇటీవల మరణించగా వి.వెంకటాయపాలెం లోని వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు దానయ్య, ఆత్మ డైరెక్టర్ బానోత్ కీమా, మాజీ ఉప సర్పంచ్ లు లాల్ సింగ్, శంకర్, నాయకులు కోటేశ్వరరావు, ఆనంద్ రావు, సత్యం, బాబు, కిరణ్, రమేష్, శంకర్, శ్రీకాంత్, శివ, సూరి పాల్గొన్నారు. అక్కడ నుండి గోపాలపురం చేరుకొని ఇటీవల మరణించిన గొల్లపూడి నరసింహారావు నివాసానికి వెళ్లి వారి కుమారుడు రాంప్రసాద్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో వైరా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వర్లు, మధిర మండల పార్టీ అధ్యక్షుడు రావూరి శ్రీనివాసరావు, మధిర మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరరావు, నాయకులు మోరంపూడి ప్రసాద్ రావు, సర్పంచ్ వాసిరెడ్డి నాగేశ్వరరావు, గొడ్డేటి మాధవరావు, పారా నాగేశ్వరరావు, తన్నీరు రవి, వాకదాని కోటేశ్వరరావు, బంధం నాగేశ్వరరావు, కోలేటి నవీన్, తోడేటి లింగయ్య, కొటారి రాఘవరావు, మహిళా నాయకులు చింతలచెర్వు లక్ష్మ, చిత్తూరు ఇందుమతి, గొల్లపూడి సతీష్,వేగినాటి ప్రసాద్, భూక్యా అశోక్, మోహన్, నరసింహ, ఉపేందర్, వెంకట్, యువజన నాయకులు రేగళ్ళ కృష్ణ ప్రసాద్, చీకటి రాంబాబు, అబ్బురి రామన్, కంచర్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్‌కు చేయూత

**-ఉచిత సేవల పట్ల లావణ్య శివకృష్ణ దంపతులకు అభినందనలు**



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**
స్థానిక బోనకల్ గ్రామంలోని నిరుపేద, పేద విద్యార్థులకు వివిధ గురుకుల పాఠశాలల్లో ప్రవేశం పొందాలనే లక్ష్యంతో చేయూత అందించేందుకు ముందుకు వచ్చారు బోనకల్ గ్రామపంచాయతీ 9వ వార్డు సభ్యులు లావణ్య, శివకృష్ణ దంపతులు. గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆన్ లైన్ సేవలను ఉచితంగా అందిస్తూ గ్రామస్తుల ప్రశంసలు అందుకుంటున్నారు.గురుకుల విద్యాసంస్థల్లో ప్రవేశాల కోసం ఆన్లైన్ విధానం తప్పనిసరిగా మారడంతో, దరఖాస్తు చేసుకునే సమయంలో చాలా విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను గమనించిన లావణ్య, శివకృష్ణ దంపతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ స్వంత ఖర్చులతో ఉచితంగా సేవలు అందిస్తున్నారు. అప్లికేషన్ ఫిల్లింగ్, సర్టిఫికెట్ల అప్‌లోడ్, ప్రింట్ అవుట్ వంటి అన్ని ప్రక్రియలను ఎలాంటి ఫీజు తీసుకోకుండా విద్యార్థుల దరఖాస్తులలో పొరపాట్లు దొర్లకుండా మార్గనిర్దేశం చేస్తున్నారు.ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులు ఈ సేవలను సద్వినియోగం చేసుకుంటున్నారు. విద్యార్థులు ప్రభుత్వ గురుకుల పాఠశాలలో ప్రవేశాలకుఆన్లైన్ దరఖాస్తులు పొందేందుకు ఉచిత చేయవలందిస్తున్న వార్డు సభ్యులు లావణ్య శివకృష్ణ దంపతులను సర్పంచ్ బానోతు జ్యోతి, ఉపసర్పంచ్ బానోతు కొండ ప్రత్యేకంగా అభినందించారు. వీరి సేవలను విద్యార్థులు అందిపుచ్చుకొని క్రమశిక్షణ అలవర్చుకొని శ్రద్ధతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.



# సింగరేణి జిఎం ను కలిసిన సర్పంచ్లు, వార్డ్ మెంబర్లు



**ఇల్లందు ఆర్సి, సూర్య(మేజర్ న్యూస్)-**
సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే సారయ్య ఆధ్వర్యంలో తిలక్ నగర్, విజయలక్ష్మి నగర్,గ్రామ వార్డు మెంబర్లు, సిపిఐ నాయకులు సింగరేణి జిఎం వీసం కృష్ణయ్య కలిసి శాలువా కప్పి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. తిలక్ నగర్, విజయలక్ష్మి నగర్ గ్రామపంచాయతీలో రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని, విద్యుత్,నీటి సమస్యను పరిష్కరించాలని జిఎంకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి నజీర్ అహ్మద్, మండల కార్యదర్శి బొబ్బిశెట్టి సత్యనారాయణ, ఉపసర్పంచ్ షేక్ కాసిం, వార్డు మెంబర్లు రెంటాల సదానందం, కళావతి, సనప సరోజ, గుగులోతు మల్లిక, సిపిఐ నాయకులు గుగులోత్ కృష్ణ, మంచాల వెంకటేశ్వర్లు, తాండ్ర లక్ష్మనారాయణ, గుడిమిల్లి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## వెనిజులా పై అమెరికా సైనిక దాడిని ఖండించిన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీలి




**భద్రాచలం ఆర్సి, సూర్య (మేజర్న్యూస్)-**
జనవరి 3 అర్ధరాత్రి సమయంలో దక్షిణ అమెరికా ఖండ దేశం వెనిజులాపై అమెరికా సైనిక దాడిని నిరసిస్తూ భద్రాచలం అశోక్ నగర్ కాలనీలో మాస్ లైన్ కార్యాలయం రోడ్డు జంక్షన్ లో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం, సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ పార్టీ రాష్ట్ర నాయకులు చ్చల రంగారెడ్డి మాట్లాడుతూ వెనిజులా అధ్యక్షుడు, తన భార్యను బంధించి అమెరికా కు తరలించడం దుర్మార్గమైన విషయమని ఆయన విమర్శించారు.మాదకద్రవ్యాలు అమెరికాలో వ్యాపారం చేస్తున్నారనే పేరుతో మరికొన్ని దేశాలను కూడా ఇదే గతి పడుతుందని ట్రంప్ బెదిరించడం దుర్మార్గమైన విషయం ఆయన అన్నారు. రష్యా నుంచి ఆయిల్ కొనుగోలు ఆపకపోతే పన్నులు ఇంకా పెంచుతామని బెదిరించడం దుర్మార్గమైన ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.
ఈ పరిస్థితుల్లో ప్రపంచ దేశాలన్నీ ట్రంపు దూరం అహంకారాన్ని ఖండిస్తుండగా భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ మాత్రం నోరుమెతపకపోవడం అన్యాయమని ఆయన ఆయన ధ్వజమెత్తారు. ఇప్పటికైనా నరేంద్ర మోడీ స్పందించాలని అమెరికా దాడులను, బెదిరింపులను ఖండించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకురాల్లు చ్చల కల్పన డివిజన్ నాయకులు సాయి అన్న,మునిగేలా శివ ప్రశాంత్, నరసింహారావు,కుమార్, పాలెం నాగరాజు, ఇర్పా సామ్రాజ్యం, చెంచయ్య ,శాంతక్క లక్ష్మక్క ఇరమయ్య, సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# నిషేధిత సిగరెట్లు పట్టివేత



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**
నగరంలో నిబంధనలకు విరుద్ధంగా నిషేధిత సిగిరెట్లను విక్రయిస్తున్న . సత్యనారాయణ ను అదుపులోకి తీసుకోని ఖమ్మం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో అప్పగించి నట్లు టాస్క్ ఫోర్స్ ఏసీపీ సత్యనారాయణ తెలిపారు. నగర పరిధిలోని పాత మున్సిపల్ కార్యాలయం సమీపంలో అక్రమంగా అనుమతి లేని, నిషేధించిన సిగరెట్ల విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారంతో స్థానిక పోలీసులతో కలిసి సంయుక్తంగా కిరాణా షాపులో తనిఖీలు నిర్వహించారు. షాపు యజమాని అనుమతులు లేని నిషేధించబడిన, హానికరమైన నిషేధిత వివిధ బ్రాండ్ల సిగరెట్ల నిల్వలు షాపులో ఉన్నట్లు గుర్తించారు. సుమారు 84,700/- విలువ ఉంటుందని తెలిపారు.

**స్వాధీనం చేసుకున్న వివరాలు:**
1) పారిస్ సిగరెట్ పెట్టెలు (22),2) గరోమ్ సిగరెట్ పెట్టెలు (02),3) ఎస్సే గోల్డ్ స్పెషల్ సిగరెట్ పెట్టెలు (23),4) ఎస్సే లైట్ స్పెషల్ సిగరెట్ పెట్టెలు (06),5) అజరం బ్లాక్ సిగరెట్ పెట్టెలు (15), 6) మోండ్ సూపర్‌స్లిమ్స్ సిగరెట్ పెట్టెలు (21).

## ఖమ్మం గ్రానైట్ ట్రేడర్స్ అండ్ మార్కర్ అసోసియేషన్ తరపునవృద్ధులకు

# పండ్లు మరియు దుప్పట్లు పంపిణీ

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**
ఖమ్మం గ్రానైట్ ట్రేడర్స్ అండ్ మార్కర్ అసోసియేషన్ తరపున ఖమ్మం పట్టణం లోని శ్రీనివాస్ నగర్ నందు ఉన్న అనాధ శరణాలయంలో ఖమ్మం గ్రానైట్ ట్రేడర్స్ అండ్ మార్కర్ సంఘం గౌరవ సలహాదారులు అదాలత్ నరేంద్, వెంపటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లు పండ్లు మరియు దుప్పట్లు పంపిణీ చేయడం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ సలహాదారులు అదాలత్ నరేంద్, వెంపటి వెంకటేశ్వర్లు, సెక్రటరీ షేక్ జానీ ఉపాధ్యక్షుడు పాషా, భద్రం రామ్మూర్తి, కోశాధికారి సైదులు జాయింట్ సెక్రటరీ నర్సిరావు, ఈసీ మెంబర్లు వడ్ల కొండ శ్రీను, గట్ల అంజయ్య,సంఘం సభ్యులు పాల్గొన్నారు

# మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలకు సిద్ధం అవ్వండి




- మున్సిపాలిటీకి ఎన్నికల తీసుకొచ్చిన ఘనత ఎమ్మెల్యే కూనంనేనిదే
-పాల్వంచలో అధిక డివిజన్ లలో సీపీఐ అభ్యర్థులు గెలవాలి
-కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పై సీపీఐ జండా ఎగరేదాం
-సీపీఐ శత వసంతాల ముగింపు భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి
- ఈనెల 18న ఖమ్మంలో భారీ బహిరంగ సభ
-సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం

పాల్వంచ,సూర్య(మేజర్‌న్యూస్)–
రానున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలకు సీపీఐ శ్రేణులు సిద్ధం కావాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ లో 27 డివిజన్ ల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20 సం.లుగా ఎన్నికలు లేక అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న పాల్వంచను అన్ని రంగాల్లోఅభివృద్ధి చేసేందుకు కార్పొరేషన్ ఎన్నికలు తీసుకొచ్చిన ఘనత సీపీఐ కి, సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు దక్కుతుంది అని అన్నారు.రాజకీయ లబ్దికోసం గత ప్రజాప్రతినిధులు పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికలు జరగకుండా అడ్డువద్దారని, ఎన్నికల హామీలో భాగంగా కమ్యూనిస్టు పార్టీ ఎంఎల్ గా తనను గెలిపిస్తే పాల్వంచకు ఎన్నికలు నిర్వహిస్తానని హామీ ఇచ్చిన కూనంనేని దానిని నిలబెట్టుకున్నారని చెప్పారు. పాల్వంచ సమగ్రాభివృద్ధికి సిపిఐ కట్టుబడి ఉందని తలిపారు.అధిక స్థానాలలో సిపిఐ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలని, కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని పిలుపునిచ్చారు. సిపిఐ శతాబ్ద కాల చరిత్ర ప్రజల కోసం చేసిన త్యాగాలు, పోరాటాలతో నిండి ఉందని ఆయన అన్నారు. కార్మికులు, రైతులు, పేదల హక్కుల కోసం కమ్యూనిస్టు పార్టీ నిరంతరం పోరాడుతోందని పేర్కొన్నారు. దేశంలో పెరుగుతున్న అసమానతలు, ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలు అవసరమని పిలుపునిచ్చారు. జనవరి 18న జరిగే బహిరంగ సభకు పాల్వంచ పట్టణ నుండి ప్రజలు దండుగా కదలిరావాలని ఆయన కోరారు. ఈ సభ కమ్యూనిస్టు ఉద్యమానికి దిశానిర్దేశం చేసే చారిత్రాత్మక సభగా నిలవబోతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడుసుమిల్లి సాయిబాబా వీసంశెట్టి పూర్ణచంద్రరావు ఉప్పుశెట్టి రాహుల్, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, వీ పద్మజా, వీసంశెట్టి విశ్వేశ్వరరావు, అన్నారపు వెంకటేశ్వర్లు ఇట్టి వెంకట్రావు శనగారపు శ్రీనివాసరావు నరహరి నాగేశ్వరరావు, వల్లపు యాకయ్య, చెరుకూరి శేఖర్ బాబు, ఎండీ అస్లాం, మన్నెం వెంకన్న, మడుపు ఉపేంద్ర చారి, ఎస్ ఏ రెహమాన్, బిక్కులాల్, వాడే లక్ష్మ, సరవయ్య, బీమా నాయక్, శంకర్, తులసీరామ్, ఇరుకు రామారావు, వెంకటరత్నం, ఆదినారాయణ, రాజేష్ నాయక్, జిలానీ, రవి, చర్ప శ్రీను, బాబురావు, శెట్టి చేరాలు, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక, కంకర అక్రమ తరలింపుపై విచారణ జరిపించాలి

– జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్

కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)–
కొత్తగూడెం నియోజకవర్గంలో జరుగుతున్న ఇసుక,కంకర,మట్టి అక్రమ తరలింపుపై విచారణ జరిపించాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో ఇసుక,గ్రావెల్, కంకరకు అనుమతులు లేకున్నా కాంట్రాక్టర్లు ప్రభుత్వ పనులలో అక్రమ పద్ధతిలో, దొడ్డిదారిన రవాణా చేసుకుంటూ పనులు చేస్తున్నారని ఆరోపించారు.స్టాక్ పాయింట్లు ఏర్పాట్లు చేసుకొని మరీ ఇసుక,కంకర దందా చేస్తున్న మామూళ్ల మత్తుకు అలవాటు పడిన కొంతమందిమైనింగ్, ఫారెస్ట్, రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఇది సరైంది కాదని వ్యాఖ్యానించారు. ఫిర్యాదులు వచ్చినప్పుడు నాలుగు రోజులు హడావుడి చేయడం తర్వాత అటువైపున కన్నెత్తి చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందని పేర్కొన్నారు.అదేవిధంగా నియోజకవర్గంలో ఎవరు ఎన్నికల్లో గెలిచినా ఇసుక ర్యాంప్ లు నడవకుండా ఉద్దేశపూర్వకంగా కుట్రలు చేసి లక్షల రూపాయలు నెలవారీ మమూళ్ళు వసూలు చేసుకుంటూ ప్రభుత్వ ఖజానాకు గండి పడేలా



చేస్తున్నారని ధ్వజమెత్తారు.ప్రభుత్వం వెంటనే స్పందించి అక్రమ ఇసుక, కంకర, గ్రావెల్ తవ్వకాల్లో లక్షల రూపాయలు చేతులు మారుతున్న వైనంపై,పరోక్షంగా సహకరిస్తున్న ప్రభుత్వ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణం నియోజకవర్గ పరిధిలో ఇసుక రీచ్ ల సర్వే నిర్వహించి ఇసుక ర్యాంప్ లు తెలరవాలని అదేవిధంగా గ్రావెల్ క్వారీలకు అనుమతులు మంజూరు చెయ్యాలని, బిల్లు తో కూడిన కంకర అందుబాటులో ఉండేటట్లు ఏర్పాటు చెయ్యాలని కోరారు. లేనియెడల జేబీపీ తరుపున పెద్దయెత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జునరావు, నాగుల రవికుమార్, నిట్ట నరసింహారావు,ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# మేడారం జాతరకు వెళ్లే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

– ఆర్టీసీ ఖమ్మం రీజినల్ మేనేజర్ సరిరామ్

ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్) –




మేడారం జాతరకు వెళ్లే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఖమ్మం ఉభయ జిల్లాల డిపోల మేనేజర్లు, సిబ్బంది చూడాలని రీజనల్ మేనేజర్ సరిరాం సూచించారు.2026 మేడారం జాతర సందర్భంగా ఇల్లందు కి వచ్చిన ఖమ్మం రీజినల్ మేనేజర్ సరి రామ్ జిల్లాలోని అన్ని డిపో మేనేజర్ లను, క్రింది స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి ఖమ్మం జిల్లాలో ని మేడారం వెళ్లే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు చెప్పారు. ప్రతీ బస్టాండ్ లో భక్తులకు త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని,మరుగు దొడ్ల శుభ్రంగా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని,ఎండ ఎక్కువగా ఉంటే టెంట్ లు ఏర్పాటు చేయాలని,అదేవిధంగా సమాచార కేంద్రలో బస్సుల రాకపోకలను భక్తులకు తెలియజేయాలని సూచించారు.ఈ కార్యక్రమలో ఖమ్మం డిప్యూటీ రిజినల్ మేనేజర్ మల్లయ్య, పర్సనల్ మేనేజర్ సంపత్,సెక్యూరిటీ ఆఫీసర్ కోటాజీ,ఖమ్మం డిపో మేనేజర్ శివప్రసాద్, మధిర డిపో మేనేజర్ రామయ్య, కొత్తగూడెం డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి, సత్తుపల్లి డిపో మేనేజర్ లక్ష్మనారాయణ, భద్రాచలం డిపో మేనేజర్ జంగయ్య,మణుగూర్ డిపో మేనేజర్ శ్యామ్ సుందర్ , ఇల్లందు టీ ఐ సునీత పాల్గొన్నారు.

# ఈ నెల ఖమ్మం కేంద్రంలో జరగబోయే పిడిఎస్ యు 23వ, రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

–మహాసభల కరపత్రాల ఆవిష్కరణ..

– దుండగుల రామ్ చరణ్,డివిజన్ నాయకులు కనుక జార్జ్...



భద్రాచలం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)–
భద్రాచలం పట్టణ కేంద్రంలో, ఎస్సీ బాయ్స్ హాస్టల్ ఎదుట ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పిడిఎస్ యూ), భద్రాచలం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో 23వ తెలంగాణ రాష్ట్ర మహాసభల కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిడిఎస్ యు జిల్లా కమిటీ సభ్యులు దండవుల రామ్ చరణ్ కనుకు జార్జి (పవన్ కళ్యాణ్) లు మాట్లాడారు.ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం, విద్యారంగ సమస్యల పరిష్కారానికి అలుపెరగని పోరాటాలు నిర్వహించిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని, మెస్ కాస్మోటిక్ చార్జీలు సకాలంలో ఇవ్వాలని, ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, పాఠశాలల్లో పెండింగ్ లో ఉన్న మధ్యాహ్న భోజన పథకం బిల్లులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రభుత్వ పాఠశాలల్లో,కళాశాలల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, కేజీబీవీ లలో విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని వర్ పేర్కొన్నారు. ఖమ్మం కేంద్రంలో జనవరి 23, 24,25 తేదీల్లో జరగనున్న 20 మూడవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఖమ్మంలో జరగబోయే ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం 23వ రాష్ట్ర మహాసభలలో గత పోరాటాలను సమీక్షించుకొని, భవిష్యత్ పోరాటాలకు రూపకల్పన చేయనున్నట్లు తెలిపారు. మహాసభలకు భారీగా విద్యార్థులు హాజరు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పీడీఎస్ యు నాయకులు విద్యార్థి సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్ చేతులమీదుగా మెరిట్ స్కాలర్షిప్ లు పొందిన కేఎల్ఆర్ విద్యార్థులు

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–



పట్టణపరిధిలోని ..ఎల్.ఆర్ జూనియల్ కళాశాలలోని మెరిట్ స్కాలర్ షిప్ సాధం చిన విద్యార్థులను చైర్ పర్సన్ . నాగమణి అభినందించారు. సంకల్ప ఫౌండేషన్ (చారిటబుల్ ట్రస్టు) వారు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలకు నగదు పురస్కారం అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా .ఎల్.ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థినిలు తెలంగాణ గవర్నర్ విష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా నగదు బహుమనం అందుకున్నారు. చైర్ పర్సన్ మాట్లాడుతూ పత్రి మల్లేశ్వరి (482) వాంకుడోత్ అక్షయ (480), పోతురాజు మీనాక్ష (479), బదావత్ గాయత్రి (473), కుక్కముడి పూజ (491), తేముల ఉమామహేశ్వరి (470) మార్కులు సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.